కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 22, జూన్ 2026 16 పేజీలు



దేశ సుస్థిర పాలనకు మద్దతివ్వండి

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్

మోడీ పాలనా విజయాలను.. ప్రజల్లోకి తీసుకెళ్లండి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: కరీంనగర్‌లో ఆదివారం జరిగిన 'మేధావుల సదస్సు'లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, గత 12 ఏళ్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో భారతదేశ గతి పూర్తిగా మారిపోయిందని కొనియాడారు. అవినీతికి తావులేకుండా, సుస్థిర పాలనను అందిస్తూ భారత్‌ను ప్రపంచ అగ్ర రాజ్యాల సరసన నిలబెట్టిన ఘనత మోదీకే దక్కుతుందని ఆయన స్పష్టం చేశారు.సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి ప్రధాని అయితే దేశాన్ని ఎంత క్రమశిక్షణతో నడపవచ్చో మోదీ నిరూపించారని అన్నారు.

2014కు ముందు భారత్ అంటే మలకనగా చూసే దేశాలు, ఇప్పుడు ప్రధానికి రెడ్ కార్పెట్ పరిచి సెల్యూట్ చేస్తున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా, మోలిక సదుపాయాల కల్పనలో దేశం విప్లవాత్మక మార్పులను చూస్తోందని వివరించారు.పేదరిక నిర్మూలనలో భాగంగా 25 కోట్ల మందిని బయటకు తీసుకురావడమే కాకుండా, ఉచిత ఆహార భద్రత, ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు, ఇళ్ల నిర్మాణం వంటి పథకాల ద్వారా సామాన్యుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఆధార్, జన్ ధన్, మొబైల్ అనుసంధానంతో సంక్షేమ పథకాల డబ్బు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే చేరుతోందన్నారు. దీంతో అవినీతికి ఆస్కారం లేకుండా పోయిందని వివరించారు.

2వ పేజీలో...

అన్నదాత చూపు..

ఆకాశం వైపు

అడుగంటుతున్న భూగర్భ జలాలు

వానాకాలం సాగుపై ముసురుతున్న నీలినీడలు

తొలకరి కరువై.. రైతుల్లో పెరుగుతున్న ఆందోళన

మండల రైతులు ఆకాశం వైపు దీనంగా చూస్తున్నారు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

జూన్ నెల సగం దాటినా తొలకరి పలకరించకపోవడంతో వానాకాలం సాగుపై ఆశలు పెట్టుకున్న అన్నదాతకు నిరాశే ఎదురవుతోంది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి పక్షం రోజులు గడుస్తున్నా... మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక సాగు పనులు ఇంకా ఊపందుకోలేదు. ఒకవైపు ఆయా గ్రామాలలో ఉన్న చెరువులో కుంటలు వాగులు నీటి మట్టాలు అడుగంటుతుండగా, మరోవైపు భూగర్భజలాలు పడిపోతుండడం రైతులను తీవ్ర కలవరపాటుకు గురిచేస్తోంది. ఎండల తీవ్రత 40 డిగ్రీలు దాటడం, వర్షాలు లేకపోవడంతో కనీసం నారుమడులు కూడా పోసుకోలేని పరిస్థితి నెలకొంది.



2 లో..

ఎలక్ట్రిక్ బస్సులో ఫైర్ తప్పిన ఘోర ప్రమాదం



2వ పేజీలో...

42 మంది సేఫ్

తిమ్మాపూర్, ప్రభాతవార్త

కరీంనగర్ జిల్లా నుంచి హైదరాబాద్ వెళ్తున్న సూపర్ లగ్జరీ బస్సులో అకస్మాత్ గా మంటలు , దట్ట మైన పొగ వ్యాపించిన ఘటన కరీంనర్ కార్పొరేషన్ అలుగునూర్ కాకతీయ కెనాల్ రాజీవ్ రహదారిపై ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. ప్రయాణి కులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ 2 డిపోకు చెందిన సూపర్ లగ్జరీ ఎలక్ట్రిక్ బస్సు ఉదయం

మాయం..!

కనిపించకుండాపోయిన వడ్ల లారీలు

పదిహేను రోజులుగా ఆచూకులేని మూడు లారీలు

ట్రాక్ షిట్ లు ఇవ్వన్ని లారీ డ్రైవర్లు

ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన ఫ్యాక్స్ అధికారులు

ఆందోళనలో రైతులు

కోనరావుపేట కేంద్రంగా వడ్ల కుంభకోణం

2లో...





యోగాతో ఒత్తిడికి ఉపశమనం

ఆరోగ్యానికి భరోసా

రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

పోలీస్ పరేడ్ మైదానంలో సిబ్బందితో కలిసి ఆసనాలు వేసిన కమిషనర్



2వ పేజీలో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:

యోగాతో ఒత్తిడికి ఉపశమనం.. ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని రామగుండం



యోగాతో ఒత్తిడికి ఉపశమనం..


మొదటి పేజీ తరువాయి..

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. ఆదివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పోలీస్ పరేడ్ మైదానంలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అంబర్ కిషోర్ ఝా అధికారులు, సిబ్బందికి యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థకు చెందిన యోగా శిక్షకుల ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్‌తో పాటు అధికారులు, సిబ్బంది యోగా ఆసనాలను అభ్యసించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ నేటి జీవన విధానంలో మనిషి అనేక ఒత్తిళ్లకు గురవుతున్నాడని, యోగా ద్వారా వాటి నుంచి ఉపశమనం పొందవచ్చని అన్నారు. యోగా అనేది ఒకరోజు నిర్వహించే కార్యక్రమం కాదని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాల్సిన ఆరోగ్య సాధనమని పేర్కొన్నారు. యోగా చేయడానికి ప్రత్యేకమైన పరికరాలు గానీ, ఇతరుల సహకారం గానీ అవసరం లేదని, వ్యక్తిగత నిబద్ధత, సంకల్పం ఉంటే సరిపోతుందని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, మంచి ఆరోగ్యం మనిషికి అత్యంత విలువైన ఆస్తి అని పేర్కొన్నారు. జీవితంలో ఎంతటి ఉన్నత స్థానాలు సాధించినా, ఎంతటి సంపద సంపాదించినా వాటిని ఆనందించడానికి ఆరోగ్యవంతమైన శరీరం అవసరమని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ యోగా సాధన చేయడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహచరులను కూడా యోగా చేయడానికి ప్రోత్సహించాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సాధారణంగా శారీరక దృఢత్వానికి అధిక ప్రాధాన్యత ఇస్తారని, కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న యువ పోలీస్ సిబ్బందిని అభినందించారు. యువత తమ శారీరక, మానసిక ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలని, ప్రస్తుతం అందరూ మంచి ఫిట్‌నెస్‌తో ఉన్నారని, భవిష్యత్తులో కూడా అదే స్థాయిని కొనసాగించాలని సూచించారు. యోగా ఒకరోజుతో పరిమితం కాకుండా నిత్య జీవితంలో భాగం కావాలని, యోగా దినోత్సవానికే పరిమితం చేయకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శాఖల స్థాయిలో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందిలో అవగాహన పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. యోగాతో ప్రశాంతమైన మనస్సు, ఆరోగ్యవంతమైన శరీరం లభిస్తాయని, మానసిక ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి యోగా ఉత్తమ సాధనమని పేర్కొన్నారు. నిత్య యోగా సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ కె శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్, గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ అష్ణలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఆర్ ఐలు దామోదర్, మల్లేశం, శేఖర్, రమేష్, ఎస్ ఐలు, ఆర్ ఎసఐలు, ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ యోగా శిక్షకురాలు రాధిక తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాయం..!

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

అబ్రకదబ్రా.. దబ్రకఅబ్రఖి.. అంటూ మంత్రం దండంతో మాయం చేసే ఘటనను సినిమాలో చూస్తుంటాం. అదేవిధంగా వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్ల లారీలు మాయమైపోయాయి. కోనరావుపేట మండలంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతు ధాన్యమును తీసుకువచ్చి విక్రయించారు. కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యమును నిల్వ చేసేందుకు కేంద్ర నిర్వాహకులు, అధికారులు సిరిసిల్ల జిల్లా పెద్దూరు వద్ద ఉన్న అప్పరల్ పార్క్ తరలించే ప్రక్రియలో మూడు లారీలు కనిపించకుండా పోయాయి. 15 రోజులుగా వడ్ల లారీలు కనిపించకపోవడంతో ఆందోళనకు గురైన ఫ్యాక్స్ అధికారులు ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇప్పటికే వడ్ల కుంభకోణం కేంద్రంగా కోనరావుపేట నిలవడంతో పోలీసులు పలువురిని పట్టుకొని కటకటాల వెనుకకు నెట్టారు. మలకపేట గ్రామానికి చెందిన ముగ్గురిని పోలీసులు అదుపులోకి తీసుకొని విసాలించడంతో వడ్ల కుంభకోణం బయట పడింది. మండలంలోని కొలనూర్, ధర్మారం, మరిమడ్ల గ్రామంలో ఉన్న సింగిల్ విండో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి మూడు వడ్ల లారీలు అపరల్ పార్కు కు తరలించేలా ట్రక్ షీట్స్ ఇచ్చి డ్రైవర్లకు తో పంపించగా, 15



రోజులు గడుస్తున్నప్పటికీ లారీలట్రక్ షీట్స్ అధికారులకు తిరిగి రాలేదు. ఆ మూడు వడ్ల లారీలు ఎక్కడికి పోయాయో తెలియక అధికారులు ఆందోళనకు జిల్లా సివిల్ సప్లై డిఎంకు ఫిర్యాదు చేశారు. ఒక్కో లారీలో దాదాపు 850 వడ్ల బస్తాలు, 340 క్వింటాళ్ల వరకు మూడు లారీల్లో ఉన్నాయని సిబ్బంది చెప్తున్నారు. మరి కొన్ని లారీల ట్రక్ షీట్స్ వచ్చిన అప్రూల్ కాలేదు. ఈ మూడు లారీలు పాత్తలేకుండా పోవడంతో ధాన్యం డబ్బులు ఎప్పుడు వస్తాయో అని కళ్లలో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారు. కనిపించకుండా పోయిన లారీలను వెంటనే పట్టుకొని రైతులకు రావాల్సిన డబ్బులు ఇప్పించాలని కోరుతున్నారు. డీఎంకు ఫిర్యాదు.. రాజేశం, ఫ్యాక్స్ సీఈఓ కొలనూరు





కొలనూరు సింగిల్ విండో పరిధిలో 15 రోజుల క్రితం 2 వడ్ల లారీలు కనిపించకుండా పోయాయి. వాటి ట్రక్ షీట్స్ ఇప్పటికి రాకపోవడంతో జిల్లా సివిల్ సప్లై డిఎంకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశాం. రైతుల ధాన్యం డబ్బులు వచ్చేలా కృషి చేస్తాం.

నీట్ ప్రశాంతం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ సిటి జూన్21 ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలోని సిఇఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నిర్వహించిన నీట్-2026 (జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష) ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు.నీట్ పరీక్షకు మొత్తం 480 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా,431 మంది విద్యార్థులు హాజరయ్యారని,49 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.పరీక్ష నిర్వహణకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేసి, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.పరీక్షా కేంద్రంలో అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, నిబంధనలను అమలు చేసి పరీక్షను



పారదర్శకంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడంతో పరీక్ష విజయవంతంగా,ప్రశాంత వాతా వరణంలో ముగిసిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.



మోదీ పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

మొదటి పేజీ తరువాయి..

ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కేంద్ర బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటాయించామని, సరిహద్దుల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా అక్రమ చొరబాట్లను అడ్డుకుంటున్నామని స్పష్టం చేశారు. బెంగాల్‌లో బంగ్లాదేశ్, పాకిస్థాన్ నుండి వలస వచ్చిన వారి ఓట్లను తొలగించడంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దేశ భద్రత కోసం ఇది అవసరమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు కూడా గత 12 ఏళ్లలో కేంద్ర ప్రభుత్వం సుమారు 13 లక్షల కోట్ల రూపాయల నిధులను వివిధ రూపాల్లో అందించామని వెల్లడించారు. మోదీ పాలనలో దేశానికి జరిగిన మేలును సామాన్య ప్రజలకు వివరించాలని, దేశ భవిష్యత్తు కోసం సుస్థిర పాలనకు మద్దతు తెలపాలని మేధావులను, ప్రజలను బండి సంజయ్ కోరారు.

అన్నదాత చూపు ఆకాశం వైపు

మొదటి పేజీ తరువాయి..

తొలకరి కోసం అన్నదాత చూపు రైతులు

తొలకరి కోసం ఆకాశం వైపు అన్నదాత దీనంగా చూస్తున్నారు. జూన్ నెల దగ్గర పడుతుండడంతో తొలకరిపలకరించకపోవడంతో వానా కాలం సాగుపై ఆశలు పెట్టుకున్న అన్న దాతకు నిరాశే ఎదురవుతోంది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించి పక్షం రోజులు గడుస్తున్నా.... మండలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవక సాగు పనులు ఇంకా ఊపందు కోలేదు. ఒకవైపు మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న చెరువులు వాగులు నీటిమట్టా ల అడుగంటుతుండగా, మరోవైపు భూగర్భజలాలు పడిపోతుండడం రైతాంగాన్ని తీవ్ర కలవరపాటుకు గురి చేస్తోంది. ఎండల తీవ్రత 40 డిగ్రీలు దాటడం, వర్షాలు లేకపోవడంతో కనీసం నారుమడులు కూడా పోసు కోలేని పరిస్థితి నెలకొంది. మండలంలో లో వర్షా లు కురవకపోవడంతో రైతు లు ఇంకాఖరీఫ్ సాగు పనులు ప్రారంభించ లేదు. జూన్ మొదటి వారంలోనే వానాకాలం సీజన్ ప్రారంభం కావాల్సి ఉండగా జూన్ నెల ముగిసే దశకు రావడంతో వర్షాలజాడలేక రైతులు ఆకాశం వైపు చూస్తున్నారు. ప్రాజెక్టుల్లో నీటిమట్టం చివరి దశకు చేరుకోవడంతో పాటు భూగర్భజలాలు తగ్గుతుండడం తో బోరు బావులు సైతం ఎత్తిపోతున్నా యి. రైతులు కనీ సం నారుమడులు కూ డా సిద్ధం చేసుకోలేని పరి స్థితిలో ఉన్నా రు. గత ఖరీఫ్ సీజన్లో మే నెల లోనే వర్షా లు కురిసి జూన్ నెలలోగా 30శాతానికి పైగా పంటల సాగు జరిగింది. కానీ ఈ సారి జూన్ మాసం దగ్గర పడుతున్న ఇంకా తొలకరి పలకరించలేదు. మండలంలో గత రెండు మూడు రోజుల క్రితం ఆడ పాదడపా వర్షాలు కురిసిన పూర్తిస్థాయి లో వర్షాలు కురవకపోవడంతో అన్న దాతలు ఆందోళన చెందుతున్నారు. ఎల్సినో ప్రభావం వానాకాలం పంటల సాగుపై పడే అవకాశం ఉండడంతో పాటు జిల్లాలో ఇంకా 40 డిగ్రీల పైనేఉష్ణోగ్రతలు నమోదుకావడం రైతులను ఇబ్బందులకు గురిచేస్తుంది. ఈ సారి వర్షాలు అంతంతమాత్రంగానే కురిసే అవకాశాలు ఉన్నా యని వాతావరణ శాఖ అదికారులు హెచ్చరిస్తున్న క్రమం లో మండల రైతాంగం వర్గాల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

ఎలక్ట్రిక్ బస్సులో ఫైర్ తప్పిన ఘోర ప్రమాదం

మొదటి పేజీ తరువాయి..



కరీంనగర్ బస్టాండ్ నుంచి హైదరాబాద్ కు ప్రయాణికులతో బయలు దేరింది. సుమార్ నాలుగు కోలోమీటర్ల మేరకు ప్రయాణం చేసిన తరవాత అలుగునూర్ శివారులోని కాకతీయ కేనాల్ వద్దకు రాగానే బస్సు లో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి.దట్టమైన పొగ సైతం రావడంతో ప్రయాణికులు భయ్యాదోళనకు గురయ్యారు. అప్రమత్త మైన డ్రైవర్ వెంటనే ప్రయాణికులను కిందికి దింపి వేయడం తో ఘోర ప్రమాదం తప్పింది.మంటలు క్షేణాల్లో బస్సు మొత్తం వ్యాపించడంతో డ్రైవర్, కండక్టర్లు ఉన్నతాధికారులకు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు.వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది మంటలు అర్పే ప్రయత్నం చేశారు. అప్పటికే బస్సు మంటల్లో చిక్కుకొని పూర్తిగా దగ్ధం అయ్యేంది. బస్సు కాలిపోయి బాడీ మాత్రమే మిగిలింది.బస్సు లో ఆకస్మాత్ గా మంటలు ఎలా వ్యాపించియో తెలియాల్సి ఉంది

ప్రొ. జయశంకర్ జీవిత చరిత్ర పాఠ్యాంశంగా చేర్చాలి

న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్

జగిత్యాల టౌన్ ,ప్రభాత వార్త:

తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమకారుడు, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ముందు గల ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ.... ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపించి, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగంలోనూ, సామాజిక చైతన్య రంగంలోనూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.నేటి యువత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని



సూచించారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్రహ వ్యవస్థాపకులు న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్, స్థానిక కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్, తెలంగాణ ఉద్యమ కారుడు ప్రహ్లాద శ్రీనివాస్ (అభి), బీజేపీ సీనియర్ నాయకుడు వీరబత్తిని అనిల్, మాజీ వైస్ ఎంపీపీ నల్ల శ్యామ్, సతీష్, పిల్లి శ్రీనివాస్, ములాసాపు రాజన్న, అత్తినేని శ్రీనివాస్, సురేందర్, పొలాస సత్యం, గడ్డం శ్రీనివాస్ కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నూరు భాష ముస్లిం నూతన కార్యవర్గం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన దూదేకుల నూర్ భాషా ముస్లిం బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు.దూదేకుల నూర్ భాషా వెనుకబడిన తరగతుల సామాజిక భవనం మరియు యువతకు నైపుణ్య అభివృద్ధి భవన నిర్మాణానికి స్థలం కేటాయించి నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ఎండి.మహమ్మద్ , ప్రధాన కార్యదర్శి రాజ్ మహ్మద్ ,గౌరవ అధ్యక్షులు ఇబ్రహీం (రేచపెల్లి) ఉపాఅధ్యక్షులు , కయ్యుమ్ ,కార్యదర్శులు ఎం డి అజారొద్దీన్ మాజీ కోఆప్షన్ నో.మాల్యాల జాయింట్ కార్యదర్శి



చంద్ పాషా , కార్యవర్గ సభ్యులు ఎం డి సల్మాన్, అంజాద్ ,లాల్ మహ్మద్, సలీం బాయ్,ముస్తఫా, ఎం డి చంద్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు

12 మంది అరెస్ట్ 37,670 నగదు స్వాధీనం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలోని కాపువాడ ప్రాంతంలో ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడులలో పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని 37,670 నగదు, 12 మొబైల్ ఫోన్లు, నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక ప్రైవేటు ఇంటిని అద్దెకు తీసుకొని జూదం నిర్వహిస్తున్నారని పక్కా సమాచారం మేరకు పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. జూదం లో పట్టుబడిన 12 మందిని స్వాధీనం చేసుకున్న నగదును వాహనాలను తదుపరి చర్యల నిమిత్తం వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు.

మాజీ మంత్రి రాజేశం గౌడ్ ను పరామర్శించిన మల్లికార్జున స్వామి దేవాలయం సిద్ధాంతి శ్రీశ్రీశ్రీ హరినాథ్ శర్మ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ సీనియర్ మంత్రివర్యులు, మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్ కి ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, హైదరాబాద్‌లోని వారి నివాసంలో సిద్ధిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి దేవాలయం సిద్ధాంతి శ్రీశ్రీశ్రీ హరినాథ్ శర్మ , మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా వారు శ్రీ గోడిశెల రాజేశం గారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు రాజేశం గౌడ్ విశ్రాంతి తీసుకుంటున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

యోగాతో పరిపూర్ణ ఆరోగ్యం

విద్యార్థులు చదువుతోపాటు వ్యాయామం యోగా చేయాలి

యోగాతో బాడీ ఫిట్నెస్, మనసు ఉల్లాసం..జిల్లా విద్యాధికారి రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





యోగ తో ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉంటారని జిల్లా విద్యాధికారి రాము పేర్కొన్నారుయోగ డే సందర్భంగా జగిత్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల పురాణిపేటలో ఆదివారం యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇందులో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు , ముఖ్యఅతిథిగా జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ యోగా వల్ల పరిపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజు యోగ వ్యాయామం నడకా చేయాలని ఆరోగ్యంతో పాటు మనశ్శాంతిగా ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థులు ప్రతిరోజు తప్పనిసరిగా ఏదో ఒక క్రీడా ఆటలు ఆడాలని లేదా యోగ వ్యాయామం చేయాలని దీంతో బాడీ ఫిట్నెస్ తో పాటు మనసు ఉల్లాసంగా ఉంటుందని చదువులో ఏకాగ్రత ఉంటుందని పేర్కొన్నారు దీంతో ఉత్తమ మార్కులు సాధించవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ విద్యార్థులు పెద్దలు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతిరోజు యోగ లేదా వ్యాయామం తప్పనిసరిగా చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు .

నేరాలు-దారుణాలు

రోడ్డు ప్రమాదం లో యువకుడి మృతి

అంతర్గాం, ప్రభాత వార్త :

రామగుండం పట్టణం లోని పై ఓవర్ బ్రిడ్జి పై జరిగిన రోడ్డు ప్రమ్మాద లో మాచినేని రమేష్ 35 అనే యువకుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రామగుండం ఎస్.ఐ సంధ్యా రాణి తెలిపిన వివరాల ప్రకారం రామగుండం పట్టణం లోని పాత టెంపుల్ ఏరియా కు చెందిన రమేష్ అంతర్గాం మండలం లోని ముర్మూర్ వద్ద గల మిషన్ భగీరథ పంపు హౌస్ లో ఆపరేటర్ గా పని చేస్తున్నాడు. విధులు ముగించుకొని తన ద్విచక్ర వాహనం పై పంపు హౌస్ నుండి రామగుండం లోని ఇంటికి వెళ్తున్న క్రమంలో వెనుకాల నుండి బొలెరో వాహ్నన బలంగా దీకొట్టింది. దీంతో రమేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో పాటు కాలు, చేతికి గాయ్యాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే 108 వాహనం ను రప్పించి చికిత్స నిమిత్తం గోదావరిఖని లోని ఆసుపత్రి కి తరలించారు. పరిస్థితి విషయమించగా చికిత్స పొందుతూ రమేష్ మృతి చెందాడు. సమాచారం అందుకున్న రామగుండం ఎస్. ఐ. సంఘటన స్థలాన్ని సందర్శించి పంచానామా నిర్వహించారు. మృతుని సోదరుడు కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్. ఐ. తెలిపారు.

పిడుగుపాటుకు గేదె మృతి

ఎండపల్లి ప్రభాతవార్త



పిడుగుపాటుకు పాడి గేదె మృతి చెందిన సంఘటన ఎండపల్లి మండలం రాజారాం పల్లి లో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలకు వెళితే గ్రామానికి చెందిన మాచర్ల కుమారు, తండ్రి కొమరయ్య, రోజు మాదిరిగానే పాడి గేదెను ఇంటి ఆవరణలో చెట్టుకు కట్టి వేశాడు సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఉరుములు మెరుపులతో కూడిన పిడుగు పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందగా వెటర్నరీ డాక్టర్ కుమార్ చే, నిర్ధించబడినది. ఈ విషయము తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ సంగ రమేష్ యాదవ్, రైతును కలిసి పరామర్శించడం జరిగింది. మంత్రితో విషయం వివరించగా ప్రభుత్వం తరఫున వచ్చే నష్టపరిహాన్ని అందించేలా కృషి చేస్తానని రైతుకు భరోసా ఇవ్వడం జరిగింది.

రంగపేటలో అక్రమ కలప పట్టివేత

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని రంగ పేట గ్రామంలో అనుమతు లేకుండా ఇంట్లో నిల్వచేసిన కలప (టేకు) ను ఫారెస్ట్ అధికారులు పట్టుకు న్నట్లు ఆదివారం తెలిపారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం .. రంగ పేట గ్రామా సర్పంచ్ రామ్ రెడ్డి ఇంట్లో అక్రమంగా కలప నిలువ చేశారని గ్రామస్తుల సమా చారం మేరకు హుజరాబాద్ ఫారెస్ట్ అధి కారులు శనివారం అర్ధరాత్రి తనకి చేపట్టారు. తనిఖీల్లో భాగంగా ఇంట్లో నిల్వచేసిన టేకు కర్రలకు అనుమతులు లేకపోవడంతో పట్టుబడిన టేకు కర్రలను ఫారెస్ట్ అధికారులు హుజరాబాద్ కార్యాలయానికి ట్రాక్టర్ లో తరలించారు. గ్రామ ప్రభుత్వ భూమిలోని టేకు కర్రలను , అనుమతులు లేకుంటే నరికి వేసి, ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన వారిపై కేసు నమోదు చేయాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

యోగ దినచర్యలో భాగం కావాలి

కథలాపూర్ ప్రభాతవార్త,

భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రములో 12 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా బీజేపీ నాయకులు సూర్య నమస్కారాలు, యోగాసనాలు , ప్రాణాయామం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ దినచర్యలో యోగాను భాగం చేసుకోవాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏటా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక దృఢత్వం తో పాటు ఉల్లాసం, ఉత్సాహాలు కలుగుతాయన్నారు. ప్రపంచానికి యోగాను అందించింది భారతీయ సంస్కృతి అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో యోగా ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారిందన్నారు, 2014లో ఐక్యరాజ్యసమితి వేదికపై భారత ప్రధాని



నరేంద్ర మోదీ యోగా దినోత్సవాన్ని ప్రకటించాలని ప్రతిపాదిస్తే కేవలం 90 రోజుల్లోనే 177 దేశాలు ఈ ప్రతిపాదనకు మద్దతు ఇవ్వడం ప్రపంచ చరిత్రలో ఒక విశేషమన్నారు. ఫలితంగా ఐక్యరాజ్యసమితి జూన్ 21ను అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. నేడు 190కు పైగా దేశాల్లో వందల కోట్ల మంది యోగా చేస్తున్నారన్నారు. అమెరికా నుంచి ఆస్ట్రేలియా వరకు, జపాన్ నుంచి బ్రెజిల్ వరకు యోగా ఆరోగ్యానికి మార్గదర్శిగా మారిందన్నారు. ఒక భూమి – ఒక ఆరోగ్యం కోసం యోగా వంటి సందేశాల ద్వారా మోదీ యోగాను ప్రపంచ శ్రేయస్సుతో అనుసంధానం చేశారని, ఇది దేశానికి గర్వకారణమన్నారు. ఆరోగ్యానికి యోగా ఒక అద్భుతమైన మార్గమని అందరం ప్రతిరోజూ యోగా చేయాలని, ఆరోగ్యంగా భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటుదామని పేర్కొన్నారు .ప్రతి కుటుంబ దిన చర్యల్లో యోగా ఒక భాగం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, నాయకులు కథలాపూర్ మహేష్, గాందారి శ్రీనివాస్ సర్పంచులు చిందం సుధాకర్, మల్యాల రమేష్, ఒడ్డెటి సునీల్, కాసోజీ ప్రతాప్, గడ్డం జీవన్ రెడ్డి, జిల్లాసత్యం, గుండేటి రాజేష్, వీరమళ్ళ శ్రీనివాస్, ముస్కరి కిషోర్, మల్లేష్, బూమయ్య ,సంతారం, సురేష్, వీరేందర్, లింగం పాల్గొన్నారు.

నల్ల పోచమ్మకు బోనాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల శాలివాహన కుమ్మరి యువసేన ఆధ్వర్యంలో మండలంలోని మోహన్‌రావుపేట గ్రామంలోని నల్ల పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మారుపాక రాజేష్, క్యాషియర్ శనిగారపు అనుదీప్, కార్యవర్గ సభ్యులు ధుంపేట విజయ్, మామిడిపల్లి నాగరాజ్, శనిగారపు మధు, సభ్యులు మారుపాక పరమేశ్, అగనూరి తిరుపతి, మామిడిపల్లి గంగాధర్, మామిడిపల్లి రామకృష్ణ, మారుపాక మహేష్, మారుపాక రంజిత్, కేలేటి వంశీ, సంగెపు శ్రీకర్, మామిడిపల్లి కళ్యాణ్, మామిడిపల్లి రవి, మామిడిపల్లి రాజ బూమయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓయాసిస్ జనని యాత్ర“ మొబైల్ ఫెర్టిలిటీ క్లినిక్ ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త :

ఓయాసిస్ ఫెర్టిలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “ఓయాసిస్ జనని యాత్ర“ మొబైల్ ఫెర్టిలిటీ క్లినిక్‌ను డా. రేగొండ రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతాన సాఫల్యాన్ని ప్రతి కుటుంబానికి చేరువ చేయాలనే మహోన్నత లక్ష్యంతో ఓయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ చేపడుతున్న సేవలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. అత్యాధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో వేలాది కుటుంబాల్లో సంతోషాన్ని నింపుతున్న ఓయాసిస్ సంస్థ ప్రజల విశ్వాసాన్ని చూరగొన్న ప్రముఖ సంస్థగా ఎదిగిందని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సైతం నాణ్యమైన ఫెర్టిలిటీ సేవలను అందుబాటులోకి తీసుకురావడం నిజంగా అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఓయాసిస్ జనని యాత్ర మొబైల్ ఫెర్టిలిటీ క్లినిక్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో ఘనంగా యోగా వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాల లో యోగా ఆసనాలను వేశారు. ప్రముఖ యోగా మాస్టర్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్ వివిధ రకాల యోగాసనాలు, వాటి ఉపయోగాలు వివరిస్తూ, ధ్యానం కూడా చేయించడం జరిగింది. యోగా వల్ల మానసిక ప్రశాంతత, ఆరోగ్యం రెండూ కూడా లభిస్తాయని, తప్పనిసరి జీవితంలో యోగా ఒక భాగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రబంధ కారిణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్, విశ్రాంత అధ్యాపకులు జుంబర్తి శంకరయ్య, యోగా ఆచార్యులు లింగారెడ్డి, మహిళా వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమతి, ఆచార్య బృందం, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కన్వీనర్ గా నరేష్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ గా పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ ఎన్నికయ్యారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావు నివాసంలో మాడవేణి నరేష్ కు జగిత్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణలు నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో గో సంరక్షకుడిగా, దేవాలయాల సంరక్షకుడిగా, ధర్మం కోసం హిందు ఐక్యత కోసం ఎంతో కృషి చేస్తు గోవుల విషయంలో తనపై ఎన్ని కేసులు పెట్టిన భయపడకుండా తను నమ్ముకున్న ధర్మం కోసం పనిచేస్తున్న మాడవేని నరేష్ ని జగిత్యాల జిల్లా ఎండోమెంట్ (ధార్మిక) సెల్ కన్వీనర్ నియమించామన్నారు. నూతనంగా ఎన్నికైన నరేష్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన ఇందూరు పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి, జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు, అనూప్ రావు, పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీ నారాయణ లకు, తన వెన్నంటే ఉన్న బీజేపీ కుటుంబ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సెల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ బోగ రవి పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, మ్యకల గణేష్, గందె నవీన్, సీనియర్ నాయకులు పోతుగంటి శ్రీనివాస్ ఎల్లల నారాయణరెడ్డి, అక్మల్ తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, నెమురి విజయ్, గడ్డం రాజశేఖర్, కచ్చు రమేష్, బాల్క ప్రేమ్ సాగర్, తైదాల ప్రశాంత్, సంకు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ఆహ్వానం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని కల్లూరు ప్రభుత్వ మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను గంటల ప్రతిపాదిక భర్తీ చేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. పాఠశాలలో ఖాళీల ఉన్న పిజిటి ఫిజిక్స్, టిజిటి హిందీ, మాథ్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో పీజీ తో పాటు బిఈడి పూర్తి చేసి ఉండాలని, టిజిటి పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ, బీఈడీ పూర్తి చేసి, టెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థులు అప్లికేషన్స్ బయోడేటా, విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు ఈనెల 27న సమర్పించాలని తెలిపారు.

కోరుట్ల కోర్టు లో యోగా డే

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



కోరుట్ల కోర్టు లో ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాయోగా మాస్టర్ ఓటారికారి శ్రీనివాస్ వివిధ రకాల యోగాసనాలు , ప్రాణాయామం చేయించి, వాటితో కలిగే ఉపయోగాలు వివరించారు. నిత్యం యోగా సాధన వల్ల మానసిక ప్రశాంతత , ఆరోగ్యం లభిస్తాయని తప్పనిసరి జీవితంలో యోగా ఒక భాగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం యోగా మాస్టర్ ఓటారికారి శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ మాధవి , బార్ అసోసియేషన్ సెక్రటరీ సుతారి శ్రీనివాస్ , న్యాయవాదులు అడెపు వినోద్, గొనె సదానంద నేత , చెన్న విశ్వనాథం, చింత సూర్య నారాయణ ప్రసాద్, అల్లె రాము, బద్రి సృజన్ , లావుడ్యా రాకేష్, రొండి రవి, చిట్యాల శివ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. నివేదిత ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు నేమూరి భూమయ్య అనాధలకు అన్న ప్యాకెట్లను పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లు మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావు ఆయురారోగ్యాలతో ఉండాలని ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మునుముందు ఉన్నత పదవులను అధిరోహించాలని కోరారు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ హరిత

కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 21, ప్రభాతవార్త :



రోజువారీ జీవితంలో యోగాను ప్రతీ ఒక్కరు భాగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిత పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో జరిగిన 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు యోగా సాధకులతో కలిసి కలెక్టర్ యోగా సాధన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయస్సు అనేది శరీరానికి సంబంధించింది కాదని, అది మనిషి యొక్క మనస్సుకు సంబంధించినదని పేర్కొన్నారు. ఏదైనా ఒక పనిని అసలు ప్రయత్నించకుండానే వదిలేయడం



ముసలితనానికి సంకేతమని, శారీరక దృఢత్వం లేకపోయినా కనీసం యోగా చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని అన్నారు. యోగా వల్ల కలిగే ముఖ్య ప్రయోజనాలను కలెక్టర్ వివరించారు. యోగా మాస్టర్ చెప్పిన ఆసనాలన్నీ పూర్తిగా చేయలేకపోయినా, అందులో కొన్నింటినైనా రోజూ సాధన చేయాలని కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. ఈ వేడుకల్లో ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండి హైమద్, యోగా గురువు అశోక్ ఆచార్య, కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా సాధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, కలెక్టర్

లక్షెట్టిపేట, జూన్ 21, ప్రభాతవార్త:

లక్షెట్టిపేట మండలంలోని చందారం గ్రామం సమీపంలో చందారం గ్రామ రైతు పొదుపు పరపతి, మార్కెటింగ్ పరస్పర సహాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ గ్రామీణ విత్తనోత్పత్తి, విత్తన శుద్ధి కేంద్రాన్ని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ.. ప్రాంత రైతులకు నాణ్యమైన విత్తనాలు మార్కెటింగ్ కంటే తక్కువ రేటుకు సరైన ధరలకు అందించినప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. తప్పనిసరి ఈ సహకార సంఘం రైతులకు నాణ్యమైన తక్కువ రేటుకు విత్తనాలు అందించాలనిసూచించారు.. ఇతర నియోజకవర్గాల కంటే మంచిర్యాలనియోజవర్గం అభివృద్ధి దశలో కలెక్టర్ సహకారంతో ముందు ఉన్నదని తెలిపారు. గతంలో పాలించిన ప్రభుత్వాల కంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు.



కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన ఉంటుందని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ, జిల్లా సహకార సంఘం అధికారి కరుణాకర్, వివిధ శాఖ చైర్మన్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, సంఘాల నాయకులు, రైతులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

ధర్మపురి ఖండానికి తుంగూర్ నుండి భారీగా తరలిన యువకులు

హిందూ ఐక్యత ధ్యేయంగా ముమ్మర కృషి

బీర్ పూర్ ప్రభాత వార్త



ధర్మపురి ఖండం (పరిధి)లో నిర్వహించిన సద్భావన సమావేశం అత్యంత సౌహార్దపూర్వక వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి తుంగూర్ గ్రామం నుండి వివిధ కుల సంఘాలకు చెందిన ప్రముఖ నాయకులు , యువకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.సమావేశానికి వెళ్లిన వారిలో భూంపెల్లి రాజేశ్, ఆడెపు మల్లేశం, గంగాధరి మల్లాహరి, బండారి నరేశ్, ఉయ్యాల స్వామి, దంతాల కొమురయ్య, బట్టుపల్లి రాజు, పొలాస రమేశ్, వల్వాజీపురం సంతోష్, గట్టు లక్ష్మణ్ , సంపతి స్వామి, మరిపెల్లి శ్రీనివాస్ తదితర ప్రముఖులు ఉన్నారు.ఈ సందర్భంగా బీర్పూర్ శాఖ కార్యనిర్వాహకులు ద్వారపల్లి జలంధర్, బీర్పూర్ శాఖ ఉపాధ్యక్షులు కొండ మల్లేశంలు మాట్లాడుతూ.. సమావేశాన్ని విజయవంతం చేయడానికి తరలివచ్చిన నాయకులందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. సమాజంలో ఇలాంటి సద్భావన సమావేశాలు ఐక్యతను పెంపొందిస్తాయని వారు ఆకాంక్షి ంచారు

రాంబజార్‌లో రోడ్డు తవ్వకం..
కాలనీవాసుల ఆగ్రహం

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల పట్టణంలోని రాం బజార్‌లో గల ఒక ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం తమ సొంత ప్రయోజనాల కోసం ఈ మధ్యనే వేసిన బీటీ రోడ్డును తవ్వడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. పాఠశాల డ్రైనేజ్ పైప్‌లైన్ కనెక్షన్ కోసం పక్కనే ఉన్న డ్రైనేజీని వాడకుండా, రోడ్డుకు అవతలి వైపు ఉన్న డ్రైనేజీకి పైప్‌లైన్ కలపడం కోసం రోడ్డును అడ్డంగా తవ్వేశారు.దీంతో అటుగా వెళ్లే పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లక్షలాది రూపాయల ప్రజాధనంతో ఇటీవలే నిర్మించిన బీటీ రోడ్డు ఇలా ప్రైవేటు వ్యక్తుల స్వార్థం కోసం ధ్వంసం కావడంపై స్థానికులు మండిపడుతున్నారు. అసలు రోడ్డు తవ్వడానికి ప్రైవేట్ వ్యక్తులకు ఎవరు అనుమతి ఇచ్చారు? ముందస్తుగా మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకున్నారా? అసలు ఇలా తవ్వడానికి అనుమతి ఇచ్చే అవకాశం ఉందా? కనీసం వార్డు కౌన్సిలర్‌కు అయినా ఈ విషయం తెలుసా? అంటూ కాలనీవాసులు, పలువురు పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సదరు పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్

– జీవన్ రెడ్డి, దావా వసంత సురేష్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని మాజీ మంత్రి బి ఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారుతెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి జిల్లా పరిషత్ తొలి చైర్మన్ దావా వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మేధావి అని పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, స్వాభిమాన పరిరక్షణ కోసం జయశంకర్ సార్ కలలు కన్న సమాజ నిర్మాణానికి కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మండల అధ్యక్షులు ఆనంద రావు ,కౌన్సిలర్లు హరీశ్,నక్క జీవన్,చెట్పల్లి సుధాకర్ మేక పవన్, అనురాధ,గుండా మధు బోగ సందీప్,సందీప్ ధర్మయ్య గాజుల శ్రీనివాస్ ఆదిరెడ్డి ,రాజన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ సార్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.

ఉచిత కంటి అద్దాల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండల కేంద్రంలో పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని ఆదివారం చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు 27వ వర్ధంతి సందర్భంగా పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరాన్ని నిర్వహించి, కంటి సమస్యలున్న వారికి శస్త్ర చికిత్సలు చేశారు. ఈ సందర్భంగా వారికి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టగా, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి, శ్రీపాద రావు ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు హాజరై కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, కాంగ్రెస్ నాయకులు బుచ్చం రావు, ఇనుముల ప్రదీప్ కుమార్, దాసరి చంద్రమోళి, సాగర్, బియ్యాని శివకుమార్ తదితరులున్నారు.



వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ముందస్తు చర్యలు

మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ డి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు పెరిగి డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రధాన మురికి కాల్వలు, పెద్ద నాళాలు, వర్షపు నీటి ప్రవాహ మార్గాలను గుర్తించి వాటిలో పేరుకు పోయిన చెత్తాచెదారాన్ని జేసీబీల సహాయంతో తొలగిస్తున్నామని చెప్పారు. నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. వర్షపు నీరు ఎక్కడా నిల్వ ఉండకుండా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టామని, సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి అక్కడ పారిశుద్ధ్య పనులను మరింత వేగవంతం చేస్తున్నామని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మురికి కాల్వలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో టెమో ఫాస్ మందు, మలాథియన్ స్ప్రే చేయిస్తున్నామని చెప్పారు. అదేవిధంగా ప్రతి వార్డులో ప్రతిరోజూ ఫాగింగ్ నిర్వహిస్తూ దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. మురికి కాల్వలు, చెత్త పేరుకుపోయే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం ద్వారా వ్యాధికారక క్రిముల వ్యాప్తిని అరికట్టేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పారిశుద్ధ్య సిబ్బంది ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పనిచేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పరిశుభ్రమైన పట్టణ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో అవసరమని కమిషనర్ అన్నారు. రోడ్లపై, ఖాళీ స్థలాల్లో చెత్త వేయకుండా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే చెత్తను అందించాలని సూచించారు. ప్రజలు పరిశుభ్రత విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే వ్యాధులను సమర్థవంతంగా నివారించగలమని తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ, మురికి కాల్వల శుభ్రత వంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ అన్ని చర్యలు చేపడుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, ముజీబ్, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఆవిర్భావం కోసం ప్రొఫెసర్ జయశంకర్ కృషి

వర్ధంతి వేడుకల్లో చైర్మన్ లింబాద్రి



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమ ప్రేరణ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్ 15వ వర్ధంతిని మెట్‌పల్లిలో విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, సంఘం అధ్యక్షుడు కొండా మురళి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తన అనుభవం, విజ్ఞానం, దూరదృష్టితో తెలంగాణ ఉద్యమానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువతలో తెలంగాణ ఆత్మగౌరవ భావనను పెంపొందించి ఉద్యమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర అత్యంత కీలకమైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక జయశంకర్ సార్ వంటి మహనీయుల త్యాగాలు, కృషి, ఆలోచనలు ఉన్నాయని, వారి ఆశయాలను భావితరాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కొండా మురళి, కౌన్సిలర్ నునుగొండ నరేష్, కార్యదర్శి ఇంద్రాల ఈశ్వర్, ఉపాధ్యక్షుడు ఎదులాపురం కుమార్, కోశాధికారి మద్దెనపల్లి స్వామి, గౌరవ అధ్యక్షుడు చుతహరి గజేంద్ర భీష్మ, మ్యాడపు అశోక్, కొడిమ్యాల వెంకటస్వామి, మ్యాడపు శ్రీనివాస్, గడిపెల్లి భూమేశ్వర్, మండలజీ గంగాధర్, వనతడుపుల నర్సయ్య, ఎదులాపురం వెంకన్న, రామకృష్ణతో పాటు విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆదివారం ప్రపంచ యోగ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యోగ దినోత్సవం అని పురస్కరించుకొని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పీడీ రాజు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వివిధ యోగాసనాలను నిర్వహించారు. అలాగే వాకింగ్ టీం సభ్యులు పలు యోగాసనాలను ప్రదర్శించి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవనశైలి వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవనం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాజన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వాకింగ్ టీం సభ్యులు నందగిరి రాజేందర్ ప్రసాద్, ఊటూరి ప్రదీప్ కుమార్, పసునూరి ఆంజనేయులు, దాసరి రాములు, దాసరి లక్ష్మణ్, పోలపల్లి భూమేశ్వర్, చంద్రప్రకాశ్, రమణ, గుండా స్వామి, రవి పంతులు, జిలకరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు యోగాను అలవాటు పరుచుకోవాలి.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు యోగాను అలవాటు పరుచుకోవాలి ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా మెట్టిపల్లిలో 2 కె రన్ ఒలంపిక్ డే వారోత్సవాలు నిర్వహించారు జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2 కె రన్ ప్రారంభించిన జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏలేటి ముత్తయ్య రెడ్డి క్రీడాకారులను, విద్యార్థులను, ఉద్దేశించి మాట్లాడుతూ... యోగ సాధనం చేయడం వలన మన భారతీయ సంస్కృతి ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరం ప్రతిరోజు యోగా చేయండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి శరీరానికి బలం మనసుకు ప్రశాంతత ఆత్మకు ఆనందాన్ని అందించే యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు పరుచుకోవాలని ఒలంపిక్ డే వారోత్సవాలు సందర్భంగా క్రీడాకారులు యోగ మనసుకు ప్రశాంతత ఇస్తుంది క్రీడలు మానసిక ఉల్లాసానికి , శరీరిక దృఢత్వానికి ఒత్తిడికి గురి కాకుండా చేస్తుంది కావున యోగతో పాటు క్రీడల్లో ముందుండాలని విద్యార్థుల, తల్లిదండ్రులను ఈ సందర్భంగా కోరారు, మెట్టుపల్లి మినీ స్టేడియం నుండి 2కె రన్ ప్రారంభమై పట్టణ పుర వీధుల నుండి, గాజులపేట, శివాజీ నగర్, బంటు పేట, చావడి చౌరస్తా, నినాదలతో క్రీడాకారులు రన్నింగ్ చేస్తూ స్టేడియంలో ముగింపు చేసినారు ఈ కార్యక్రమంలో మర్రిపల్లి కార్తీక్, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



మెట్‌పల్లి వార్త

ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఫాదర్స్ డే వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు కేక్ కట్ చేసి తల్లిదండ్రుల మధుర జ్ఞాపకాలను స్మరించుకుంటూ ఫాదర్స్ డే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షులుగా సేవలందించి పదవీ విరమణ పొందిన సల్వాల రాజేశ్వర్, గరిగే ప్రసాద్, పందెన నర్సయ్యలను సంఘ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే నూతన కార్యవర్గ సభ్యులను కూడా శాలువాలతో అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ఐక్యతకు ప్రతీకగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సహపంక్తి భోజనాలు నిర్వహించారు. కార్యక్రమంలో డబ్బా గ్రామ ఉపసర్పంచ్ రాపల్లి మహేష్, పుప్పాల మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పిట్టల వంశీ, వార్డు సభ్యులు బైండ్ల విశాల్, బొజ్జ నరేందర్, సల్వాల రాజేశ్వర్, బొజ్జ మల్లయ్య, గరిగే ఆశన్న, నేమూరి శ్రీనివాస్, బోండ్ల అనిల్, కస్ప గంగారం, ముదిరాజ్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయ శంకర్ వర్ధంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రం లో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ 50 ఏళ్ల తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడారు. "తెలంగాణ ఎందుకు కావాలి" అని లెక్కలతో, డేటాతో ప్రూవ్ చేశారు.1969 ఉద్యమంలో విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కె.సి.ఆర్ కి కూడా గురువు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ఎల్లాల జలపతి రెడ్డి,మానాల నాగయ్య,ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డిమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య, మాజీ వన సంరక్షణ సమితి చైర్మన్ సిరిపురం రవీందర్, మహమ్మద్ రఫీ, ముద్దం చంద్ర ప్రకాష్ గౌడ్, కమల వాటర్ పెరుమాండ్ల రాజేందర్ గౌడ్ పల్లికొండ నారాయణ, సామాజిక కార్యకర్త, ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీవైవై చాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నీ ప్రారంభం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త : మెట్‌పల్లి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో ముస్లింపుర యూత్ అసోసియేషన్ (ఎంపీవైవై) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చాంపియన్ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌కు క్రీడాభిమానుల నుంచి మంచి స్పందన లభించింది. టోర్నమెంట్‌ను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రైసుద్దీన్, ప్రముఖ వ్యాపారవేత్త లతీఫ్ ఖాన్ లు ప్రారంభించి ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఇలాంటి క్రీడా పోటీలు యువత ప్రతిభను వెలికితీయడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముజ్జు, ఆసిఫ్, అమీర్, బద్రి, సెభాస్‌తో పాటు అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి పాఠశాలలో యోగ డే వేడుకలు

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఇంటర్నేషనల్ యోగ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరము జూన్ 21వ తేదీన యోగ డే వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతి మనిషి జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు.యోగాతో శరీరానికి మంచి వ్యాయామము లభించి మానసిక ఒత్తిడిని నుండి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్



యాదవ్,ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు,పిటి అజయ్, ఉపాధ్యాయులు మమత,రాకేష్,అనిల్,మనోహర్, వనిత,లావణ్య,శిరీష,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

రైతు వ్యతిరేకిగా కాంగ్రెస్ ప్రభుత్వం

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..

తంగళ్లపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజ బింకర్ రాజన్న మాట్లాడుతూ రైతు వ్యతిరేకి కాంగ్రెస్ ప్రభుత్వమని మండిపడ్డారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాలుగా అండగా ఉండి ఆదుకున్నాం అని పేర్కొన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మారి రైతుల ఉసురు తీస్తుంది అని ఆరోపించారు.కాళేశ్వరం ప్రాజెక్ట్ తో ప్రాజెక్ట్ లు నింపి రైతులకు అండగా ఉంటే,కాంగ్రెస్ సర్కార్ చిన్న రిపేర్ ను సాకుగా చూపిస్తూ దాన్ని రిపేర్ చేయకుండా గాలికి వదిలేసారని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో ఒక్క ప్రాజెక్ట్ లో చుక్క నీరు లేని పరిస్థితి వచ్చిందన్నారు.24 గంటల కరెంట్ ఇచ్చి అన్నదాతలను కడుపులో పెట్టి చూసుకున్నాం.ఈ ప్రభుత్వం 11గంటలే కరెంట్ ఇస్తూ రైతులను ఆగం జేస్తుంది అని అన్నారు.అన్నదాతకు దన్నుగా ఉండాలనే



ఉద్దేశ్యం తో పెట్టుబడి సాయంగా రైతు బంధు మేమందిస్తే,ఈ ప్రభుత్వం ఆ స్కీమ్ నే మూలన పడే పరిస్థితికి తీస్కుకొచ్చింది అని అన్నారు.చనిపోయిన రైతు కుటుంబానికి ఆసరాగా ఉండాలని రైతు భీమా తీసుకొచ్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ అని అన్నారు.రైతులు పండించిన ధాన్యన్ని కొనలేని పరిస్థితి తీసుకొచ్చి అన్నదాతల కండ్లల్లో కన్నీళ్లు తెప్పిస్తున్నారు అని అన్నారూ.మోసపూరిత హామీలిచ్చి అధికారంలోకి వచ్చి సబ్బండ వర్గాలను మోసం చేస్తున్నారు అని అన్నారు.అన్నదాతలకు సకాలంలో యూరియా అందించి అక్కున చేర్చుకున్నాం.ఇప్పుడు యాప్ పేరుతో రైతులను ఆగం జేసే ప్రయత్నం జెస్తున్నారు అని అన్నారు.పరిపాలన తీరు మార్చుకోకపోతే అన్నదాతలే కర్రు కాల్చి వాత పెట్టె పరిస్థితి దగ్గర్లోనే ఉంది అని అన్నారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న, మండల టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు..

17వ బెటాలియన్‌లో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సరదాపూర్ 17వ బెటాలియంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బెటాలియన్ కమండెంట్ సురేష్ హాజరయ్యారు .ఈ సందర్భంగా కమాండెంట్ సురేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని పిలుపునిచ్చారు. నిరంతరం ఒత్తిడితో కూడిన విధులను నిర్వహించే పోలీస్ సిబ్బందికి శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని, అందుకు యోగాసనాలు అద్భుతంగా తోడ్పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతిరోజూ



క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడుతుందని, విధుల్లో మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. బెటాలియన్ సహాయ కమండెంట్లు రాందాస్,సురేష్ ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు

అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోథైరాయిడ్ పరీక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని రహీంఖాన్ పేట లో వాసుదేవ హాస్పిటల్,అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137 ఏ ఆధ్వర్యంలోఆదివారం ఉచిత థైరాయిడ్ పరీక్షలు నిర్వహించారు.గ్రామంలో కొత్త అలయన్స్ క్లబ్ ఏర్పాటు చేశారు.డాక్టర్ ఎలగందల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉచిత స్క్రీనింగ్ క్యాంపులు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ రాజ్,డాక్టర్ అశోక్,డాక్టర్ సాయి మేఘన,డాక్టర్ తేజ వాసుదేవా హాస్పిటల్ సిబ్బంది అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కొంజర్ల మహేష్,కోల అన్నారెడ్డి,పుల్లల శ్యామ్,వి డి జి వన్ ప్రసాద్,సాగర్,పండుగ నాగరాజు,కుమారస్వామి,నాగేశ్వర్,వెంకటేశ్వర్లు,చైర్మన్ అల్లాడి ఆనంద్ కుమార్,క్లబ్ అధ్యక్షులు గడ్డమీది శ్రీనివాస్,కార్యదర్శి ఉత్కం రాజేందర్,దొంతి అశోక్,పి ఆర్ ఓ కముటం పర్శరాములు,అంతగిరి వినయ్,హాస్పిటల్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు

అంగన్వాడి భవననానికి భూమిపూజ

ముస్తాబాద్ ప్రభాత వార్త:

కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి నామాపూర్ గ్రామములో ఆదివారం అంగన్ వాడి బావనానికి భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మాదాసు అనిల్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి,ఆత్మ కమిటీ చైర్మన్ కొండము రాజిరెడ్డి,ఏఏంసి వైస్ చైర్మన్ వెలముల రామిరెడ్డి,గ్రామ ప్రజలు వివిధ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

పెద్దలింగాపూర్ లో పెద్దమ్మ తల్లి బోనాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో ముదిరాజు సంఘం ఆధ్వర్యంలోఆదివారం పెద్దమ్మ తల్లి బోనాలు నిర్వహించారు.గ్రామ సర్పంచ్ వసంత అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.ఆమె మాట్లాడుతూ గ్రామంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని,ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని శ్రీ పెద్దమ్మ తల్లిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ ఎలవేని రమేష్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కీర్తి మల్లయ్య,వార్డు సభ్యులు లింగంపల్లి అనిల్ కుమార్,రవి,లచ్చయ్య,అంజయ్య, వేణు,మహేందర్ మరియు ముదిరాజ్ కులస్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నాగ చైతన్య కు ప్రతిభ పురస్కార్ అవార్డు

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కాసన గొట్టు నాగ చైతన్య కు పదవ తరగతి లో 600 మార్కులకుగాను 556 మార్కులు సాధించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లా ఆవోపా ఆధ్వర్యములో ఆదివారం ప్రతిభ పురస్కార్ అవార్డు అందజేశారు.ఈ కార్యక్రమములో ముస్తాబాద్ ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు కూర సంతోష్,జిల్లా అధ్యక్షులు ధొంతుల రమేష్,నాగరాజు,సంఘా సభ్యులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా జరిగింది. స్థానిక కేజీ టు పీజీ ప్రాంగణంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ మాట్లాడుతూ యోగాను ప్రపంచానికి పరిచయం చేసిన ఘనత భారతదేశానిదేనని అన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఎస్సై తో పాటు పోలీస్ సిబ్బంది యువతి, యువకులు తదితరులు యోగాసనాలు చేశారు.

ఆవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు మెరిట్ అవార్డు ప్రధానం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: సిరిసిల్ల ఆవోపా ఆధ్వర్యంలో202526 విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్యవైశ్య విద్యార్థులకు ఆదివారం ఆర్యవైశ్య సంఘంలో అధ్యక్షుడు దొంతుల రమేష్ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆవోపా అధ్యక్షులు మాట్లాడుతూ ఆవోపా సభ్యుల సహకారంతో ముందు ముందు సేవా కార్యక్రమాలు మరెన్నో చేయడం జరుగుతుందన్నారు. మెరిట్ అవార్డులను ప్రతి సంవత్సరం విద్యార్థులకు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదాన కార్యదర్శి అల్లాడి లక్ష్మన్ కోశాధికారి ఎల్లంకి వెంకవేశము, ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటరమణ , మధుకర్, గరిపెల్లి ప్రభాకర్, చేపూరి శ్రీనివాస్, అయిత వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కటకం సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణ అందరి భాద్యత



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో సామాజిక సద్భావన ఖండ సంయోజన సదస్సు జరిగింది.సదస్సులో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కరీంనగర్ జిల్లా సహా సంఘ్ చాలక్ ఎలగందుల సత్యనారాయణ పాల్గొన్నారు.ఇల్లంతకుంట మండలంలోని 10 గ్రామాల నుండి కుల సంఘాల పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎలగందుల సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మన అందరి బాధ్యత ఉందన్నారు.రాజ్యాంగ చట్టాలను ప్రతి ఒక్కరూ పాటించాలని తెలిపారు.స్వదేశీ వస్తువులను ఉపయోగించడం వల్ల దేశం యొక్క ఆర్థిక స్థితి మెరుగుపడుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఖండ సంయోజక్ హరికృష్ణా రెడ్డి,జిల్లా పర్యావరణ ప్రముక్ బత్తిని ఆంజనేయులు,మండల ఖండ కార్యవాహ తాటిపల్లి మహేష్,సహ కార్యవాహ కాసుపాక కిషన్,వ్యవస్థ ప్రముక్ బొల్లం ధనుంజయ్,బౌద్ధిక్ ప్రముక్ నాగ సముద్రాల బాలకృష్ణ,వివిధ గ్రామాల సామాజిక సద్భావన సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది యోగా సాధనలో పాల్గొని యోగా ప్రాముఖ్యతను వివరించారు.ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ యోగాభ్యాసంతో ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యమవుతుందని అన్నారు. యోగా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుందని, ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.ప్రపంచవ్యాప్తంగా యోగాకు లభిస్తున్న ఆదరణ భారతీయ సంస్కృతి గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో యోగా ఎంతో ఉపయుక్తమని, యువత ఆరోగ్య పరిరక్షణకు యోగాభ్యాసం ఎంతో దోహదపడుతుందని తెలిపారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ వివిధ యోగా ఆసనాలు, ప్రాణాయామం సాధించారు. యోగా ద్వారా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యోగా అనేది భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప సంపద అని పేర్కొన్నారు. యోగా సాధన ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెరుగుతాయని తెలిపారు. ప్రస్తుత జీవనశైలిలో ఒత్తిడి, అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు యోగా ఎంతో ఉపయోగకరమని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ సుజాత, ఆయుష్ శాఖ అధికారులు, సిబ్బంది, మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ప్రా. జయశంకర్ జీవిత చరిత్ర పాఠ్యాంశంగా చేర్చాలి

న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త, ఉద్యమకారుడు, విద్యావేత్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ముందు గల ఆయన విగ్రహానికి పూలమాల సమర్పించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ మాట్లాడుతూ.... ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని అన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను దేశవ్యాప్తంగా వినిపించి, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించిన గొప్ప మేధావి అని కొనియాడారు. ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగంలోనూ, సామాజిక చైతన్య రంగంలోనూ ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.నేటి యువత ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తెలంగాణ అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం ఆయన చూపిన మార్గం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో విగ్రహ వ్యవస్థాపకులు న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్, స్థానిక కౌన్సిలర్ ఏనుగుల లావణ్య రాజేందర్, తెలంగాణ ఉద్యమ కారుడు ప్రహ్లాద శ్రీనివాస్ (అభి), బీజేపీ సీనియర్ నాయకుడు వీరబత్తిని అనిల్, మాజీ వైస్ ఎంపీపీ నల్ల శ్యామ్, సతీష్, పిల్లి శ్రీనివాస్, ములాసాపు రాజన్న, అత్తినేని శ్రీనివాస్, సురేందర్, పొలాస సత్యం, గడ్డం శ్రీనివాస్ కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల స్పెషల్ సబ్ జైలులో ఘనంగా యోగ దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అంతర్జాతీయ యోగ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల స్పెషల్ సబ్ జైలు లో యోగ దినోత్సవాన్ని జైలు అధికారులు ఖైదీల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. గత 12 రోజులు గా యోగ మాస్టర్ రమేష్ ఖైదిలకు యోగ ఆసనాలు నేర్పించి చేయించడం జరిగింది.యోగా ప్రాముఖ్యత గురించి ఖైదీలకు వివరించి వారితో యోగాసనాలు చేయించారు. స్పెషల్ సబ్ జైలు పర్యవేక్షణాదికారి మొగిలేష్ మాట్లాడుతూ యోగ ను నిత్య జీవితంలో భాగం చేసుకోవాలన్నారు. నిత్యం యోగ చేయడంతో మానసికంగా, శారీరకంగా దృఢంగా తయారవుతామన్నారు. ఖైదిలు అందరూ తప్పని సరిగా ప్రతి రోజు యోగ ఆచారి ఆచరిస్తూ ఒత్తిడిని తప్పించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ దీప్యూటీ జైలర్ ఫయాజ్, సిబ్బంది మరియు ఖైదిలు పాల్గొన్నారు.



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థినులు, అధ్యాపకులతో కలిసి యోగా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ఇన్‌స్ట్రక్టర్ జి. శ్రీలత వివిధ యోగా ఆసనాలను ప్రదర్శించి, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు. యోగాభ్యాసం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో ఉపయోగపడుతుందని, క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల ఏకాగ్రత, ప్రశాంతత, ఆరోగ్యం మెరుగుపడతాయని కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.అనంతరం విద్యార్థినులతో వివిధ రకాల యోగా ఆసనాలను చేయించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జి. శ్రీలత, సుజాత, సంగీత రాణి, ప్రొఫెసర్ వరప్రసాద్, రామచంద్రం, నీరజ, జ్యోత్స్న, వీణ, తిరుపతి అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల వార్త



మాదిగ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలో మాదిగ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో సభ్యులందరి సమక్షంలో ఈ ఎన్నిక ప్రశాంత వాతావరణంలో ముగిసింది.సంఘం నూతన అధ్యక్షునిగా కాశవత్తుల కాంతయ్య,ఉపాధ్యక్షులుగా మారంపెల్లి మహిపాల్,తెడ్డు డేవిడ్ లను సర్వామోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం ప్రతినిధులు ప్రకటించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ బాధ్యులను సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం నూతన అధ్యక్షుడు కాశవత్తుల కాంతయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలో సంఘం బలోపేతానికి,సభ్యుల సంక్షేమానికి, హక్కుల సాధనకు ఐక్యమత్యంతో శ్రమిస్తానని, అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ నూతన కమిటీ ఎన్నికల కార్యక్రమంలో సంఘం ముఖ్య నాయకులు,సభ్యులు బోల్లే గంగారాం, లక్ష్మణ్,రాజు,లచ్చయ్య,రాకేష్,సదానందం, విష్ణు,ప్రణయ్,రమేష్,సంజీవ్, నర్సయ్య,చందు, సుకుమార్,సిద్దు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రోగికి అండగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

2లక్షల 50 వేల ఎల్ఓసి అందజేత

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామానికి చెందిన షేక్ బాసిత్ అనే యువకుడు కడుపులో పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతూ,ఆర్థిక స్తోమత లేక చికిత్సకు దూరమవుతున్న ఓ పేద రోగికి జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అండగా నిలిచారు.షేక్ బాసిత్ గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా వైద్య ఖర్చులు భరించలేక సదరు యువకుడి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ విషయాన్ని గమనించిన స్థానిక నాయకులు బాసిత్ దయనీయ స్థితిని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా బాధితుడి పరిస్థితిపై తక్షణమే స్పందించిన శాసనసభ్యులు,మానవతా దృక్పథంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రెండు లక్షల యాభై వేల రూపాయల విలువైన ఎల్ఓసి ని మంజూరు చేయించారు.అనంతరం జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఈ ఎల్ఓసి పత్రాన్ని బాధితుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.తమ ఆపత్కాలంలో స్పందించి, ఆర్థిక సాయం అందేలా కృషి చేసినందుకు గాను బాసిత్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు అబ్బూరి మల్లేశం గౌడ్,పులిశెట్టి శ్రీనివాస్,నలువల సురేష్, నరేష్,హసిబ్ తదితరులు పాల్గొన్నారు.

యోగ భూమిగా భారత్..

అంతర్జాతీయ యోగా వేడుకల్లో కేంద్ర సహాయ మంత్రి...

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:

భారతదేశం యోగ భూమిగా ప్రపంచ దేశాల గుర్తింపు పొందిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదన్నారు.మనిషి శరీరం, మనస్సు,ఆత్మలను ఏకం చేసే ఒక జీవన విధానమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేడు ఎదుర్కొంటున్న ఒత్తిడి, ఆందోళన, జీవనశైలి వ్యాధులకు యోగా ఒక శాశ్వత పరిష్కారమని తెలిపారు.ఖరీదైన పరికరాలు, పెట్టుబడి అవసరం లేని యోగాను ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాలు యోగా చేయడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఆలోచనల్లో స్పష్టత రావడంతో పాటు జీవితంలో సానుకూల దృక్పథం పెరుగుతుందని వివరించారు.ప్రధాని నరేంద్ర మోదీ కృషితో యోగా ప్రపంచవ్యాప్త ఉద్యమంగా మారిందని కొనియాడారు. 2014లో ఐక్యరాజ్యసమితి వేదికపై ప్రధాని చేసిన ప్రతిపాదనకు కేవలం 90 రోజుల్లోనే 177 దేశాలు మద్దతు తెలపడం చారిత్రకమని, నేడు 190కి పైగా దేశాల్లో వందల కోట్ల మంది యోగాను అనుసరిస్తున్నారని తెలిపారు. “ఒక భూమి – ఒక ఆరోగ్యం“ కోసం యోగాను ప్రపంచ శ్రేయస్సుతో అనుసంధానించిన ఘనత ప్రధాని మోదీదేనని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



శాతవాహనలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ పరిపాలన భవన ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ ఏడాది “యోగా ఫర్ హెల్దీ ఏజింగ్“ (వృద్ధాప్యంలో ఆరోగ్యం కోసం యోగా) అనే పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు.విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వయస్సుతో సంబంధం లేకుండా శారీరక నొప్పులను, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు వారి దైనందిన జీవితంలో యోగాను భాగం చేసుకోవాలన్నారు.విద్యార్థులు చురుకైన జ్ఞాపకశక్తి, శారీరక దృఢత్వం కోసం క్రమం తప్పకుండా యోగాసనాలు సాధన చేయాలని సూచించారు.దేశం అందించిన గొప్ప వరం యోగా అన్నారు.విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సమన్వయకర్త డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ, ప్రపంచానికి యోగాను పరిచయం చేసిన ఘనత భారత దేశానిదేనని తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలికి యోగా ఎంతో అవసరమని ఆయన ఉద్ఘాటించారు.యోగాసనాల ప్రదర్శన కార్యక్రమంలో యోగాచార్య సంపత్ కుమార్ శిక్షకుడిగా వ్యవహరించారు. ప్రాణాయామం, వృక్షాసనం, భద్రాసనం, సింహాసనం, భుజంగాసనం, సర్వాంగాసనం వంటి వివిధ ఆసనాలను ఆయన స్వయంగా ప్రదర్శించారు. యోగాభ్యాసం చేయడంతో జీవితంలో ఉల్లాసంగా, యవ్వనంగా ఉండవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయకుమార్, డాక్టర్ ప్రదీప్ రాజ్, డాక్టర్ తిరుపతి, అధ్యాపకులు సావిత్రి, పి.డి. విజయకుమార్, సెక్యూరిటీ ఆఫీసర్ సాగర్, విశ్వవిద్యాలయ సిబ్బంది, బోధనేతర ఉద్యోగులు, విద్యార్థులు,పరిశోధక విద్యార్థులు పాల్గొని యోగాసనాలను అభ్యాసం చేశారు.



యోగాతో శరీరానికి మనసుకు ప్రశాంతత జిల్లా జడ్జి శివకుమార్

కరీంనగర్ లీగల్, ప్రభాతవార్త:

యోగా శారీరక ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను పెంపొందించి జీవితంలో సమతుల్యతను సాధించడానికి సహాయపడుతుందని జిల్లా జడ్జి ఎస్ శివకుమార్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని , కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు భవన సముదాయంలో ఆదివారం యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైనా జడ్జి మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవితంలో ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో న్యాయమూర్తులు సంతోష్ కుమార్, నీరజ,పావని, చిరాగ్ మెహతా , బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు బండ శివకుమార్ , బొడ్ల గీతా రాణి, ప్రధాన కార్యదర్శి చంద్రపాటి కిరణ్ కుమార్, బొజ్జ స్వామి, బెజ్జంకి శ్రీకాంత్, అనురాధ, సీనియర్,మారోజు రామకృష్ణ చారి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



ట్రాఫిక్ కానిస్టేబుల్ కుమార్ చొరవ సమయానికి నీట్ పరీక్ష కేంద్రానికి చేరుకున్న విద్యార్థిని

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

కరీంనగర్‌లో నిర్వహించిన నీట్2026 పరీక్షకు హాజరయ్యేందుకు వచ్చిన ఓ విద్యార్థిని ని పరీక్ష కేంద్రానికి ఆలస్యమవుతుండగా ఒక పోలీసు చూపిన చొరవ ఆ విద్యార్థిని ని సమయానికి చేరుకునేలా చేసింది.నీట్ పరీక్ష కోసం వచ్చిన విద్యార్థిని పరీక్ష కేంద్రానికి సమయానికి చేరుకునేలా విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్ కుమార్ వెంటనే స్పందించి సహాయం అందించారు.ఆ యువతిని పరీక్ష కేంద్రం అయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సమయానికి చేరుకునేలా ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రిస్తూ, అవసరమైన మార్గదర్శకత్వం అందించి సకాలంలో పరీక్ష కేంద్రానికి చేర్చారు.ట్రాఫిక్ కానిస్టేబుల్ కుమార్ చూపిన అప్రమత్తత, మానవతా దృక్పథాన్ని విద్యార్థినీ కుటుంబ సభ్యులు, సీపీ గౌష్ ఆలం ప్రత్యేకంగా అభినందించారు.

మానకొండూర్ లో ఘనంగా యోగా దినోత్సవం

మానకొండూర్, ప్రభాతవార్త :

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో మానకొండూర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఆదివారం యోగా దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప ఆధ్యాత్మిక, ఆరోగ్య సంపద అని పేర్కొన్నారు. యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు జీవితంలో క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయన్నారు. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృషితో యోగా ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ పొందిందని, నేడు ప్రపంచ దేశాలన్నీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు సంగసాని నరసింహారెడ్డి, మియాపురం లక్ష్మణాచారి,సొన్నకుల శ్రీనివాస్, బాషబోయిన ప్రదీప్ యాదవ్, మీసా రమణయ్య,ఎదులాపురం అశ్విన్ తేజ, మార్కొండ రమేష్, నందగిరి బలరాం, చామంతుల నరేందర్; ఆరేపల్లి సునంద్, మంద శ్రీనివాస్, రాచకట్ల రవి, బొద్దుల ఎల్లయ్య, దేశాబోయిన సతీష్ పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



చారిత్రక కట్టడానికి పూర్వ వైభవం -

మన్నెంపల్లి బురుజుపై ఎగరనున్న మువ్వన్నెల జెండా -

పంచాయతీ ఏకగ్రీవ తీర్మానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

మన్నెంపల్లి గ్రామంలో ఉన్న చారిత్రక బురుజులను కాపాడుకోవడం, వాటిని భావితరాలకు పరిచయం చేయడం కోసం బురుజు వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామ పంచాయతీ సభ్యులు, గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా నిర్ణయించారు. ఈ చారిత్రాత్మక కట్టడాల అభివృద్ధి, సంరక్షణలో వివిధ స్వచ్ఛంద సంస్థలు, గ్రామ ప్రముఖులందరూ సహకరించి, భవిష్యత్తు తరాలకు మన చారిత్రాత్మక కట్టడాలు, సంస్కృతి, సాంప్రదాయాలను పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించాలని గ్రామ పాలకవర్గ సభ్యులందరూ నిర్ణయించాలని అభిప్రాయపడ్డారు. స్వాతంత్ర్య, గణతంత్ర్య, తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..రానున్న జెండా పండుగలు అయిన స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15న, గణతంత్ర దినోత్సవం జనవరి 26న, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న నిర్వహించాలని నిర్ణయించారు. భవిష్యత్తులో గ్రామంలో నిర్వహించే సంస్కృతి, సంప్రదాయాల సంరక్షణలో వైభవకరమైన వాతావరణంలో గ్రామ వైభవాన్ని చాటే విషయంలో ఆ బురుజు ప్రాంతం మొత్తం వినియోగంలోకి వస్తుంది. దీంతో ఇది మన్నెంపల్లి గ్రామానికి మాత్రమే కాకుండా కరీంనగర్ జిల్లాకు కూడా ఖ్యాతిని తెచ్చిపెడుతుంది. కాబట్టి, దీని అభివృద్ధికి గ్రామ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, జిల్లాలోని ప్రముఖ నాయకులు సహకరించి, కీలక భాగస్వాములుగా మారాలని ప్రజలందరినీ ఆహ్వానిస్తున్నాం.చారిత్రాత్మక కట్టడాలను, మన జాతి సంపదను కాపాడటమే లక్ష్యంగా మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ ముందుకు సాగుతున్న విషయాన్ని గ్రామ ప్రజలందరూ అభినందించారు.



అల్లుగునూర్ లో ప్రో:జయశంకర్ వర్ధంతి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని కరీంనగర్ 8వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ మల్లేశం ఆధ్వర్యంలో అలుగునూర్ లో ఘనంగా నిర్వహించారు. పొరండ్ల సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి తో కలిసి ఆయన జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, తెలంగాణ స్వరాష్ట్ర ఆవశ్యకతను ప్రజలకు తెలియజేసి, రాష్ట్ర సాధన కోసం తన తుదిశ్వాస దాకా పోరాడిన మహనీయుడు జయశంకర్ సర్ అని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ ప్రెసిడెంట్ సల్ల మహేందర్, సీనియర్ నాయకులు సిల్ల పరశురాములు, దాసం కమలాకర్, సిరిసిల్ల అంజయ్య, ముంజ సంపత్, చౌదరి పర్శరాములు, యాస్వాద శ్రీకాంత్, తొర్తి ప్రశాంత్, దానవేణి రాజు, ఎండీ ఫయాజ్, చుంచు అంజి, సిరిసిల్ల శ్రీను, పున్నం ఆశోక్, జక్కుల అశోక్, దొగ్గల అంజి, ముత్తమల్ల నిఖిల్, గట్టెపల్లి దీపక్ పాల్గొన్నారు.



రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నిటిని వెంటనే భర్తీ చేయాలి...

సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్.

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

యువజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై, హక్కుల సాధనకై అనునిత్యం పోరాటాలు చేయాలని పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) హుజూరాబాద్ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం ఇందిరానగర్ లో పోలోజు రంజిత్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్రంలో అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు అన్ని వెంటనే భర్తీ చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ మాట తప్పిందని ఆయన విమర్శించారు. గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడం లేదని మేము వస్తే రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల పైగా ఉద్యోగాలను భర్తీ చేస్తామని మాట ఇచ్చి తప్పిన కాంగ్రెస్ పార్టీపై పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం గత 12 సంవత్సరాలకు పైగా యువతను మోసం చేస్తూ వస్తుందని ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ మాట ఎత్తకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలన్న మోడీ నేటికీ దాని అమలు పరచకపోవడం సిగ్గుచేటు అన్నారు. వెంటనే యువజన వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని యువతకు పంజాల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్)రాష్ట్ర సహాయ కార్యదర్శి భావండ్ల పెల్లి యుగంధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి మాట తప్పిందని ఆరోపించారు. గతంలో నిరుద్యోగులకు ఉపాధి చేసుకోవడం కోసం లోన్లు ఇచ్చి ఉపాధి కల్పించేవారని ఇప్పుడు ఆ పథకాన్ని పూర్తిగా నీరు కార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదివినటువంటి యువతకు ఉద్యోగం,ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా యువతను మరిచిపోయిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిపించేందుకు అఖిల భారత యువజన సమాఖ్య కార్యకర్తలు ఉద్యమాలకు సిద్ధం కావాలని యుగంధర్ అన్నారు. ఏఐవైఎఫ్ ను హుజురాబాద్ నియోజకవర్గం లో గ్రామ గ్రామాన బలోపేతం చేసి ప్రతి గ్రామంలో యువతను ఐక్యపరచి సంఘటిత పోరాటాలకు సిద్ధం చేయాలని యుగంధర్ కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మాజీ జిల్లా నాయకులు రత్నాకర్, ఎఐవైఎఫ్ నియోజకవర్గ నాయకులు జెట్టి లావణ్య, మొడెం శివకుమార్, ప్రశాంత్, రాకేష్, మహేందర్, శివకుమార్, సదానందం, ఫర్జానా, రామంచ శ్రావణ్, అకినపల్లి సందీప్, కోల సుమన్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.



వీణవంక,కోర్కల్ చేనేత సహకార సంఘాల.....

అధ్యక్షుల తో పాటు పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక.

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము లో నీ వీణవంక,కోర్కల్ చేనేత కార్మిక సహకార సంఘాల ఉత్పత్తి,విక్రయ సంఘం అధ్యక్షులతో పాటు పాలక వర్గాల ను ఆదివారం డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నట్లు ఎన్నికల అధికారులు



జి.రూప,పి.సురేందర్ రెడ్డి లు తెలిపారు. వీణవంక సంఘం అధ్యక్షురాలిగా జడల పద్మలత రమేష్,ఉపాధ్యక్షునిగా ఉయ్యాల రాజయ్య,కోశాధికారిగా చిందం సందానందం తో పాటు ఆరుగురు పాలక డైరెక్టర్లు ఎన్నిక య్యారు.అదేవిధంగా కోర్కల్ సంఘం అధ్యక్షునిగా అడిగొప్పుల సత్యనారాయణ,ఉపాధ్యాక్షురాలిగా అడిగొప్పుల నిర్మల సత్యనారా యణ,కోశాధికారిగా బొద్దుల భావన ఋషి ల తో పాటు ఆరుగురు పాలక వర్గ డైరెక్టర్ లను సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా,అధికారులు వారిని ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నిక నియామక పత్రాలను అందజేశారు.....సంఘాభివృద్ధికి కృషి చేస్తాం..... అధ్యక్షులు....మాపై ఉన్న నమ్మకముతో మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న చేనేత సహకార సంఘాల సభ్యుల కు అభినందలు తెలుపుతూ ,సంఘ ఆభివృద్ధి తో పాటు కార్మిక సంక్షేమం కోసం కృషి చేస్తామని వీణవంక,కోర్కల్ చేనేత సహకార సంఘాల అధ్యక్షులు జడల పద్మలత,అడిగొప్పుల సత్యనారాయణ లు హామీ ఇచ్చారు.

జమ్మికుంట తపాలా కార్యాలయంలో ఘనంగా 12 వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త,

12 వ అంతర్జాతీయ యోగ దినోత్సవమును పురస్కరించుకొని ఆదివారం జమ్మికుంట పట్టణంలోని తపాలా కార్యాలయంలో యోగ దినోత్సవ వేడుకలను పోస్టుమాస్టర్ యు మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యోగ కార్యక్రమానికి సామాజికవేత్త, సదశాయ ఫౌండేషన్ సభ్యులు, యోగ గురు నరహరి హాజరైయి ఉద్యోగుల చేత యోగసనాలు వేయించి, దైనందిన జీవితంలో యోగ ప్రాముఖ్యత, ప్రాణాయామంతో ఏకాగ్రత సాధన ఆహార నియమ నిబంధనలపైన సూచనలు చేస్తూ యోగ శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా జమ్మికుంట పోస్టుమాస్టర్ యు మహేందర్ మాట్లాడుతూ యోగతోనే శరీరానికి ఆరోగ్యం, మానసిక ప్రశాంత త లభిస్తుందని,భారత దేశ పౌరుల ఆరోగ్యం కొరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ అనేక కార్యక్రమాలను కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారని దేశ ప్రజల ఆరోగ్యం దేశ అభివృద్ధిలో భాగమని తెలిపారు. ఈ సందర్భంగా యోగ గురు నరహరి కి ఉద్యోగులు పూలమాల,శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యోగులు జి రవి,పి.సునీల్, మనోహర్, వినయ్, భవాని, మహేశ్వర్ ప్రసాద్,అలీ, అన్వర్, ద్రాక్ష ,వేణుగోపాలస్వామి, రాజన్న,మనోహర్ పాల్గొన్నారు.



కమలాపూర్ మండలం శంభునిపల్లిలో కప్పతల్లి ఆట

వర్షం కోసం సంప్రదాయ పూజా

కమలాపూర్: ప్రభాత వార్త.

కమలాపూర్ మండలం: ఈ ఏడాది వర్షాలు ఆలస్యం కావడంతో రైతులు, గ్రామస్తుల మొహాల్లో ఆందోళన నెలకొంది. పొలాలు,పంటలు వేసే తరుణంలో వర్షం కురవాలని వేడుకుంటూ శంభునిపల్లి గ్రామంలో కుమ్మరి కులస్తులు సాంప్రదాయబద్ధంగా కప్పతల్లి ఆటను నిర్వహించారు.గ్రామంలోని ఆడపిల్లలు, మహిళలు కలిసి రెండు కప్పలను తీసుకువచ్చి, వాటిని పసుపు, కుంకుమలతో అలంకరించారు. ‘‘కప్పతల్లీ వర్షం కురిపించు, పంటలు పండించు’’ అంటూ పాటలు పాడుతూ ఊరంతా ఊరేగింపుగా తిరిగారు. ప్రతి ఇంటి ముందు నీళ్లు పోసి కప్పతల్లికి పూజలు చేశారు. గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించి, మేఘాలు కరిగి వర్షం పడాలని ప్రార్థించారు.ఇది తరతరాలుగా గ్రామీణ ప్రాంతాల్లో అనుసరిస్తున్న ఒక జానపద విశ్వాసం. వర్షం లేక భూమి బీటలు వారినప్పుడు, ప్రకృతిని ప్రసన్నం చేసుకునేందుకు ఇలాంటి ఆచారాలను గ్రామస్తులు నిర్వహిస్తారు. కప్ప వర్షానికి సంకేతంగా భావించే ఈ ఆచారం వెనుక ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధం కనిపిస్తుంది.కుమ్మరి కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, వర్షం పడాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఇప్పటికే విత్తనాలు వేసిన రైతులు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు. కప్పతల్లి ఆటతో దేవుడు కరుణించి మంచి వర్షం కురిపిస్తాడని ఆశిస్తున్నాం’’ అని గ్రామస్తులు తెలిపారు.ప్రకృతితో మమేకమై జీవించే గ్రామీణ జీవన సౌందర్యం ఈ కప్పతల్లి ఆటలో మరోసారి కనిపించింది.





మృతుడి పిల్లల విద్యాభ్యాసం కోసం చేయూత.. ..

దాతల సహకారంతో రూ. 1,36,000 విరాళం అందజేత..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలోని పద్మశాలి వీధికి చెందిన ఆడపిల్ల లక్ష్మణ్ ఇటీవలే మృతి చెందగా మృతుడి పిల్లల ఉన్నత అభ్యాసం కోసం స్థానిక వేద పండితులు డింగరి హరికృష్ణ మాచార్యులు,



స్థానిక వ్యాపారి గర్రెపల్లి అరుణ్ మార్కండేయ గ్రూప్ ఆధ్వర్యంలో దాతలు చేయుటతో విద్యా సహాయ నిధిని సేకరించారు. దాతలు 1,36,000 విరాళాలను అందజేయగా ఆదివారం మృతుడి భార్య కావ్య కుమారుడు కార్తీక్, కూతురు సాహితికి అందజేశారు. సాహితి బీటెక్ రెండవ సంవత్సరం, కుమారుడు 9వ తరగతి విద్యాభ్యాసం చేస్తున్నారు. గుమాస్తాగా పనిచేస్తున్న లక్ష్మణ్ మృతితో పేద కుటుంబానికి సహాయం చేసేందుకు చేయూతనివ్వడంతో కూతురు పేరిట లక్ష రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ పత్రాలను, రూ. 36,000 నగదును అందజేశారు. దాతలు, భక్త మార్కండేయ గ్రూప్ ప్రతినిధులు డింగరి హరికృష్ణ ఆచార్యులు, గర్రెపల్లి అరుణ్, కేదారేశ్వర్,బచ్చు వీరు లింగం, గుడిపాటి వీరారెడ్డి, అరికాల వీరేశలింగం, విఠల్ దాస్, మహేష్ శ్యాంసుందర్, జి బలరాం, బొద్దుల రవీందర్ పలువురు పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో యోగా గురువు దాసరి రవిందర్ ఆదివారం యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొలకాని రాజు, ఆకుల రాజేందర్, శీలం శ్రీనివాస్ లు మాట్లాడుతూ వేల సంవత్సరాల ముందే యోగులు, రుషులు యోగా ద్వారా శారీరక పుష్టి, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని వివరించారు. కానీ బ్రిటిష్, విదేశీ పరిపాలనలో దేశ సంస్కృతి, సంప్రదాయాలను ధ్వంసం చేశారని, నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మనదేశం తో పాటు ప్రపంచ దేశాలు కూడా ఆరోగ్యంగా ఉండాలంటే యోగాను దినచర్యలో భాగంగా పాటించాలని మోడీ ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను తెలిపిన గొప్పవక్తి అని కొనియాడారు. ప్రపంచ దేశాలన్ని యోగా దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటూ అన్ని రాష్ట్రాలు పాటిస్తున్నాయని తెలిపారు, ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ ఠాకుర్, కైలాసకోటి గణేష్, ఆకుల తిరుపతి, కొండ్లె నగేష్, రాకేష్ ఠాకూర్, రమా రెడ్డి, గంగాభవాని, పల్లపు రవి, నసీరుద్దీన్, బల్సుకూరి రాజేష్, అప్పాల రవిందర్, యాంసాని సమ్మయ్య, గండికోట సమ్మన్న లతో పాటు పలువురు పాల్గొన్నారు.



యోగాతోనే మానసిక శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుంది

ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి, ప్రభాతవార్త:

యోగాతోనే మానసిక శారీరక ఆరోగ్యం సిద్ధిస్తుందని ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అన్నారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో తెలంగాణ ప్రభుత్వ ఆయుష్ విభాగం జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో యోగ ఫర్ హెల్తీ ఏజింగ్ అనే ఇతివృత్తంతో అంతర్జాతీయ యోగా దినోత్సవ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావు హాజరయ్యారు. ముందుగా ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణ రావుకు మొక్క అందజేసి అధికారులు స్వాగతం పలికారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి యోగా ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా అందరికీ అంతర్జాతీయ యోగా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ భారతదేశం అనేది యోగాకు పుట్టినిల్లు అని ప్రపంచ దేశాల్లో యోగా చేయడం మన దేశానికి గర్వకారణమని అన్నారు. ప్రాచీన కాలం నుండి అలవాటుగా యోగా ద్వారా ఒత్తిడి లేని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చునని, యోగా



చేయడం ద్వారా అనారోగ్య సమస్యల నుండి విముక్తి పొందవచ్చునని తెలిపారు. యోగ వ్యాయామమే కాకుండా అదొక జీవన విధానానికి మానసిక స్థిరత్వానికి దోహదపడుతుందని, అలాగే సమాజంలో అశాంతి అస్థిరత పెరుగుతుందని, దీనికి విరుగుడుగా యోగతోనే శాంతి సిద్ధిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి రామ్ రెడ్డి, ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ళ మల్లయ్య, డిఎంహెచ్ఓ ప్రమోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, సీఐ కొండపాక ప్రవీణ్ కుమార్, లైన్స్ క్లబ్ నాయకులు రాజగోపాల్ రెడ్డి, ఆయుష్ డిపార్ట్మెంట్ యోగా పండితులు, పలు శాఖల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, యోగా అభిమానులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే సంపద... యోగానే మార్గం

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

కందుల సంధ్యారాణి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఆరోగ్యమే సంపద... యోగానే మార్గమని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి అన్నారు. ఆదివారం గోదావరిఖని ఆర్యవైశ్య భవన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్యమే మహాభాగ్యమనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ నిర్వహించిన ఈ వేడుకల్లో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధనలో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో కందుల సంధ్యారాణి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఆమె ప్రదర్శించిన వివిధ యోగా ఆసనాలు సభలోని ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను అందించే యోగాను ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు, అది మనిషి శరీరం, మనసు, ఆత్మను ఏకం చేసే గొప్ప భారతీయ సంస్కృతి సంపద అని తెలిపారు. నేటి ఒత్తిడితో కూడిన జీవన విధానంలో యోగా ఆరోగ్యకరమైన జీవనానికి మార్గదర్శకమని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ యోగా వైభవం మరింత విస్తరిస్తుండటం ప్రతి భారతీయుడు గర్వించాల్సిన విషయమని, యోగాను నిత్య జీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ గురువు నరోత్తం రెడ్డి మాట్లాడుతూ యోగా సాధన ద్వారా ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని గుర్తు చేస్తాయన్నారు. ప్రతిరోజూ కొంత సమయం యోగా సాధనకు కేటాయించడం ద్వారా మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి అనేక జీవనశైలి వ్యాధులను నియంత్రించవచ్చని వివరించారు. విద్యార్థుల్లో ఏకాగ్రత పెంపొందించడంలో, యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడంలో, ఉద్యోగుల్లో ఒత్తిడిని తగ్గించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు యోగా పట్ల ప్రజల్లో మరింత చైతన్యం కలిగించాయి. ఈ కార్యక్రమంలో యోగా గురువు రజనీ, బీజేపీ సీనియర్ నాయకులు సులువ లక్ష్మీ నారాయణ, బీజేపీ మండల అధ్యక్షులు ఉరగొండ అపర్ణ, గుండబోయిన భూమయ్య మరియు నాయకులు ఎల్తూరి సరిత, జక్కుల పద్మ, కోట తిరుమల, జక్కన రాజ్యలక్ష్మి, కోడూరి రమేష్, జక్కన్న బాలు, జక్కుల ప్రవీణ్, లక్ష్మీ నరసయ్య, గంగరాజు, ఎల్తూరి రాజయ్య, పాకాల నరసింహారెడ్డి, సిలారపు కళ్యాణ్, వకుళాభరణం వేణు, జనగామ శివరాం, యోగా సాధకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఓదెల,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో అధిక సంఖ్య రావడంతో స్వామివారి దర్శనానికి భక్తులు పోటెత్తారు ఆదివారం జాతర దినం కావడంతో వివిధ రాష్ట్రాల నుండి అలాగే పలు జిల్లాల నుండి భక్తులు ఆలయానికి అధిక సంఖ్యలో చేరుకోవడంతో స్వామి వారి దర్శనానికి క్యూ లైన్ లలో భక్తులు బారు తీరారు భక్తులు స్వామివారికి అభిషేకాలు పట్నాలు బోనాలు పుట్టు వెంట్రుకలు కోడెను కట్టుట తోపాటు ఇతర మొక్కులను చెల్లించుకొని ప్రత్యేక పూజలు చేసినారు ఓదెల శ్రీ మల్లికార్జున స్వామిని కోరుకోగానే కొంగు బంగారం చేసే దేవుడు ఓదెల మల్లికార్జున స్వామి ఆని భక్తుల నమ్మకం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి సదయ్య ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి సిబ్బందితో తగు ఏర్పాట్లు చేసినారు.



వర్షాలు పడాలని చిన్నయ్య..పెద్దయ్యను వేడుకున్న ప్రజలు

ఓదెల,ప్రభాతవార్త:



వర్షాలు అసలుకే పడకపోవడంతో ఓదెల మండల కేంద్రంలోని కొందరు రైతులు వర్షాలు పడాలని ఆటపాటలతో గుట్టలలో వెలిసిన చిన్నయ్య పెద్దయ్యను దర్శించుకున్నారు ఈ సందర్భంగా మహిళలు ఆటపాటలతో గ్రామంలోని భూలక్ష్మి ,మా లక్ష్మి, బొడ్రాయికి పూజలు చేసి పోచమ్మను దర్శించుకుని ఓదెల గుట్టలలో ఉన్న చిన్నయ్య పెద్దయ్యను దర్శించుకుని వర్షాలు పడాలని వారిని వేడుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు తక్కువ ఉండడంతో రైతులకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గత సంవత్సరం కు పోలిస్తే ఈ సంవత్సరం వర్షపాతం చాలా తక్కువ ఉందని ఎండల తీవ్రత అధికంగా ఉందని అన్నారు గత ఎన్నో సంవత్సరాల నుండి ఆనవాయితీగా వస్తున్న ఈ దర్శనం వర్షాల కోసం రైతులు అందరూ వనభోజనాలు చేసి మహిళలతో కలిసి చిన్న పెద్దయ్యకు ప్రసాదం చేసి చిన్నయ్య పెద్దయ్య దేవుళ్ళ కాడ చప్పట్లు కొట్టుకుంటూ పాటలు పాడితే నీటి దార పుట్టి వర్షాలు పడతాయని అన్నారు ఇది మేము ఎన్నో సంవత్సరాల నుండి వర్షాల కోసం చిన్నయ్య పెద్దయ్యను దర్శించుకుని వేడుకుంటామని అన్నారు

పెద్దపల్లి వార్త



గ్రామదేవతలకు జలాభిషేకం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



మండలంలోని మంచిరామి గ్రామంలో గ్రామదేవతలకు శనివారం ప్రత్యేక జలాభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మి , రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఉప్పు తిరుపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ శ్రేయస్సు, ప్రజల సుఖసంతోషాలు, సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్, పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. గ్రామంలో శాంతి, సుభిక్షాలు నెలకొనాలని కోరుతూ దేవతలకు జలాభిషేకం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

యువత యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలి

జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ కుమార్

ఘనంగా యోగా దినోత్సవం

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



యువత యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకుని ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి అక్కపాక సురేష్ కుమార్ సూచించారు.అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఆదివారం సుల్తానాబాద్‌లోని ఖేలో ఇండియా ఖోఖో సెంటర్‌లో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అక్కపాక సురేష్ కుమార్ యోగా ఆసనాలను పరిశీలించి క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, క్రమశిక్షణ పెంపొందుతాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోజువారీ జీవితంలో యోగాను అలవాటు చేసుకోవాలని,యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన గొప్ప కానుక అని పేర్కొన్నారు. యువత ఆరోగ్య పరిరక్షణకు యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ సంఘం సభ్యులు సిలివేరి మహేందర్, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ కార్యదర్శి అమినిశెట్టి తిరుపతి, ఖేలో ఇండియా ఖోఖో సెంటర్ కోచ్ గెల్లు మధుకర్ యాదవ్, పీఈటీలు వెంకటేష్, రాజేష్, వాకర్స్ సంఘం అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శ్రీనివాస్, ఖోఖో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో ఏం చేశారని

నిర్వాసితులను నమ్మించి నట్టేట ముంచింది మీ పార్టీ కాదా

మిడ్ మానేరు నిర్వాసితుల గురించి మాట్లాడే ముందు

వారికి క్షమాపణ చెప్పి మాట్లాడాలి

కొండగట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:

మిడ్ మానేరు నిర్వాసితుల గురించి మాట్లాడే ముందు బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ నిర్వాసిత కుటుంబాలకు క్షమాపణ చెప్పాలని కొండగట్టు ఆలయం ఉత్సవ కమిటి చైర్మన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం చొప్పదండి లో విలేకరుల తో మాట్లాడుతూ పదేళ్లఅధికారంలో ఉన్నప్పుడు గడ్డి పీకారా....నిర్వాసితులను నమ్మించి నట్టేట ముంచిన ఘనత మీ పార్టీదేనని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మిడ్ మానేరు నిర్వాసితులకు ఎంత ఇచ్చినా తక్కువే అంటూ హామీలు ఇచ్చి, వాటిని పూర్తిగా అమలు చేయడంలో విఫలమయ్యారు. మనువాడ గ్రామాన్ని పూర్తిగా ముంపు గ్రామంగా ప్రకటించి, నిర్వాసిత కుటుంబాలకు 8 లక్షల రూపాయల పరిహారం ఇస్తామని చెప్పి చివరకు అనేక కుటుంబాలకు కేవలం 4 లక్షల 25 వేల రూపాయలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వేలాది నిర్వాసిత కుటుంబాలు న్యాయం కోసం ఎన్నో సంవత్సరాలు ఎదురుచూశాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 4,696 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటోంది.మిడ్ మానేరు జలాశయం నీటి మట్టాన్ని రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం. ప్రకృతి పరిస్థితులు వర్షాభావం గత పాలకుల ప్రాజెక్టు నిర్వహణలో జరిగిన



లోపాలను పక్కనబెట్టి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం బీఆర్ఎస్ నాయకుల రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనం.బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యతపై దేశవ్యాప్తంగా ప్రశ్నలు తలెత్తాయి. మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడం వల్ల తెలంగాణ రైతాంగానికి జరిగిన నష్టం ఎవరి పాలనలో జరిగిందో ప్రజలకు బాగా తెలుసు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి వ్యవస్థను బలోపేతం చేస్తూ రైతులకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతోంది. వర్షాభావ పరిస్థితులను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం కాకుండా రైతుల సమస్యల పరిష్కారానికి బీఆర్ఎస్ నాయకులు నిర్మాణాత్మక సూచనలు చేయాలి.మిడ్ మానేరు ఎండిపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తూనే, అదే జలాశయంలో కబడ్డీ, క్రికెట్ ఆడుతూ రాజకీయ విన్యాసాలు చేయడం రైతుల బాధలను ఎగతాళి చేసినట్టే. రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే చిత్రాల కోసం ప్రదర్శనలు కాదు, పరిష్కారాల కోసం సహకరించాలి .తెలంగాణ ప్రజలు వాస్తవాలను గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. సమస్యలకు కారణమైన వారే నేడు బాధ్యతను మరిచి విమర్శలు చేయడం ప్రజలను మరోసారి మోసం చేయడమే అవుతుంది అన్నారు..



యోగ నీ ప్రపంచానికి పరిచయం చేసిన దేశం భారతదేశం

యోగ గురువు శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:




అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా చొప్పదండి రూరల్ శాఖ ఆధ్వర్యంలో చొప్పదండిలోని గిర్వాణి బీఈడీ కాలేజీలో ఆదివారం యోగ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి యోగ గురువుగాఆచార్య శ్రీ సత్యనేని శ్రీనివాస్ గారు పాల్గొని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ చేయడం వల్ల మనసు అదుపులో ఉంటుంది ఆలోచనలు స్థిమితం అవుతాయి అన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్య జీవితంలో అలవాటు చేసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని, ఆరోగ్యంగా ఉండడానికి ఏకైక మార్గం యోగ , శరీరాన్ని మనసును ఆత్మని ఏకం చేసే ఏకైక మార్గం యోగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోకిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు మొగిలి మహేష్, మండల ప్రధాన కార్యదర్శి కొమ్మ రమేష్, మండల కార్యదర్శి ఐద మారుతి మాజీ ఎంపిటిసి తోట కొటేష్, దొంతి సారపు సంపత్, గుండె వెంకటేష్, సింగసాని రాములు, నెల్లి అనిల్, చీకట్ల ఆకాష్, సాయి వరుణ్ రెడ్డి , మల్యాల లక్ష్మణ్, బత్తిని సతీష్, సత్తు సంజీవ్, సిరిపురం శ్రీనివాస్‌రావుపల్లి శ్రీనివాస్, దిశాంత్ రెడ్డి, ఉమేష్, గుంట ఐలయ్య పాల్గొన్నారు

పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఏకగ్రీవ ఎన్నిక

పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులుగా కొలిపాక మల్లయ్య.పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా అలువాల విష్ణు

రామడుగు, ప్రభాతవార్త :

మండలం లోని గోపాల్ రావు పేట గ్రామంలో పద్మశాలి సేవా సంఘం, యువజన సంఘం ఎన్నికలను సంఘం ఆవరణ లో నిర్వహించారు. ఈ ఎన్నికలను ఎన్నికల అధికారిగా జిల్లా పద్మశాలి నాయకులు లయన్స్ క్లబ్ గవర్నర్ మోర భద్రేశం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికలలో పద్మశాలి సేవ సంఘం అధ్యక్షులుగా కొలిపాక మల్లయ్య, ఉపాధ్యక్షులుగా కొలిపాక మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా కొలిపాక కమలాకర్,కార్యనిర్వహక కార్యదర్శిగా రాంపల్లి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శిగా మచ్చ గంగయ్య, కోశాధికారిగా సిరిపురం మల్లేశం,కార్యవర్గ సభ్యులుగా నల్ల శ్రీనివాస్, కొలిపాక నాగరాజ్, కొలిపాక లక్ష్మణ్, అలువాల శంకర్, ఎన్నిక అయినారు. పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులుగా అలువాల విష్ణు ఉపాధ్యక్షులుగా కొలిపాక శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా రుద్ర నాగరాజ్, కార్యనిర్వహక కార్యదర్శి గా మామిడాల నాగరాజ్, సంయుక్త కార్యదర్శిగా అలువాల గంగాధర్, కోశాధికారిగా కొలిపాక ప్రవీణ్, కార్యవర్గ సభ్యులుగా కొలిపాక కమలాకర్,ఎలిగేటి మహేష్,గోనె రమేష్,ఎలిగేటి మహేష్, ఏన్నం రామాంజనేయులు సంఘం ఎన్నిక అయినారు. సలహాదారులుగా సిరిపురం సత్యనారాయణ, మచ్చ లచ్చయ్య, అలువాల సత్యనారాయణ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.



మాజీ మంత్రిని కలిసిన విండో చైర్మన్ వీర్ల

రామడుగు,ప్రభాతవార్త :



మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డిని ఆదివారం నాడు జగిత్యాల జిల్లాలోని ఆయన నివాసంలో రామడుగు సింగిల్విండో చైర్మన్, రాష్ట్ర నాయకులు వీర్ల వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం భవిష్యత్ కార్యాచరణ పై చర్చించారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గంట్ల జితేందర్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాల గౌడ్ లు ఉన్నారు.

వాహనాలపై పోలీసుల స్పెషల్ డ్రైవ్

నిబంధనలు పాటించాలని ఎస్ఐ నరేష్ రెడ్డి సూచన

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలో ఆదివారం ఎస్ఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పోలీసులు వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.నేతన్న కూడలి లో ఆటోలు, ద్విచక్ర వాహనాలు,ఇతర వాహనాలను ఆపి పత్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేష్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహన చోదకులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికెట్ వెంట ఉంచుకోవాలని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించారు. వాహనాలకు నంబర్ ప్లేట్లు సరిగా ఉండాలని, ఆటోలలో ఎక్కువ ప్రయాణికులు, అధిక లోడుతో ప్రయాణించరాదని సూచించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కోరారు. ఈ డ్రైవ్‌లో మహిళా పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



మల్యాల లో మొహర్రం పెద్దపులుల సందడి

మల్యాల /ప్రభాతవార్త



మొహరం పండుగ సందర్భంగా మల్యాల మండల కేంద్రంలో యువకులు పులి వేషాలతో సందడిగా మారింది, ఎక్కడ లేని విధంగా ప్రత్యేక అత్యంత వైభవంగా మొహరం వేడుకలను మల్యాలలో నిర్వహిస్తారు, ఈ వేడుకల లో అంగడి బజార్ వద్ద నెలకొల్పిన పీరిల వద్ద భక్తులు మొక్కలు తీసుకోవడంతో పాటు, వందలాదిమంది యువకులు విభిన్నమైన రీతిలో పులి వేషధారణలో డప్పు చప్పులతో పోటాపోటీగా ఆకట్టుకుంటున్నారు, ఆదివారం పులుల సందడి కి తోడు తాటాకి వేషధారణ పలువురుని ఆకట్టుకుంది,



హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

అన్నదాతకు అన్యాయం జరుగుతోంది

మేడిపల్లి వివేక్ రెడ్డి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



వేములవాడ రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ, ఆస్ట్రియా శాఖ బీఆర్ఎస్ అధ్యక్షుడు మేడిపల్లి వివేక్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. పంటలకు గిట్టుబాటు ధర లేకపోవడం, రైతుభరోసా నిధులు పూర్తిస్థాయిలో అందకపోవడం, రైతు రుణమాఫీ సగం సగంగా అమలు కావడం వల్ల అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. వివేక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను ఇప్పటి వరకు పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. ఎకరాకు రూ.15 వేల రైతుభరోసా అందిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.12 వేలకే పరిమితం చేయడం రైతులను మోసం చేయడమేనని ఆరోపించారు. రైతుబీమా ప్రీమియం చెల్లింపుల విషయంలో కూడా ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తోందని అన్నారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని, కల్యాణలక్ష్మి ్మ పథకంలో తులం బంగారం హామీని కూడా ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కావడం లేదని, సంక్షేమ పథకాల అమలులో అనేక లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. వదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి చెందిన తెలంగాణను ప్రస్తుత ప్రభుత్వం వెనక్కి నెడుతోందని మేడిపల్లి వివేక్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ వైఖరిపై ప్రజల్లో, ముఖ్యంగా రైతాంగంలో తీవ్ర అసంతృప్తి పెరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ప్రజలు మళ్లీ బీఆర్ఎస్‌కు అవకాశం ఇచ్చి, కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ స్థాయిలో ఉంటూనే స్వగ్రామం లింగంపల్లి, వేములవాడ నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మేడిపల్లి వివేక్ రెడ్డి, రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రజల సమస్యలపై అప్రమత్తంగా ఉండి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.

కరాటే గ్రేడింగ్‌లో అత్యుత్తమ ప్రతిభ

- బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థి

వేములవాడ, ప్రభాతవార్త:



కరాటే గ్రేడింగ్‌లో వేములవాడకు చెందిన విద్యార్థి దూలం యశ్వంత్ అనే విద్యార్థి అత్యుత ్తమ ప్రతిభ కనబరిచాడు. కరీంనగర్‌లోని ఇంగ్లీష్ యూనియన్ స్కూల్‌లో ఆదివారం ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కరాటే గ్రేడింగ్ పరీక్షలు జరిగాయి. వేములవాడ ఒకినావా స్పోర్ట్స్ కరాటే అకాడమీ మాస్టర్ అబ్దుల్ మన్నన్ పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్న శ్రీ చైతన్య పదవ తరగతి విద్యార్థి దూలం యశ్వంత్ ఈ పరీక్షల్లో పాల్గొని తన సత్తాను చాటి కటాస్, కుమిటే విభాగంలో అద్భుత ప్రదర్శన ఇచ్చారు. దీంతో అతను ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్ కైవసం చేసుకున్నాడు. ఒకినావా మార్షల్ ఆర్ట్స్ చీఫ్ ఎగ్జామినర్ కే.వసంత్ కుమార్ చేతుల మీదుగా యశ్వంత్ బ్లాక్ బెల్ట్‌తోపాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నాడు. ఈ సందర్భంగా అకాడమీ జిల్లా అధ్యక్షుడు కొండ దేవయ్య, శ్రీ చైతన్య విద్యా సంస్థల ఎజిఎం ముద్రకోల రాజు, ప్రిన్సిపాల్ సుదీష్ కుమారి విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే శిక్షకులు కొమురవెల్లి భూమేష్, చింతకుంట తిరుపతి తదితరులున్నారు.

చందుర్తి మండలంలో ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలంలో వరి ధాన్యం కొనుగోళ్ల పర్వం ముగిసింది. దాదాపు రెండు నెలల పాటు ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలు సాగాయి. మండల వ్యాప్తంగా ఐకెపి ఆధ్వర్యంలో 14 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. అన్ని సెంటర్లలో కొనుగోళ్లు ఇప్పటికే పూర్తి కాగా ఆదివారం పూర్తిస్థాయిలో ధాన్యం షిప్టింగ్ అయ్యింది. సెంటర్లలో కొనుగోళ్లు పూర్తికావడంతో అధికారులు కేంద్రాలను మూసివేశారు. మండలంలో ఐకెపి ఆధ్వర్యంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 2. 67,610 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు ఐకెపి సిబ్బంది తెలిపారు.

మాజీ మంత్రి రాజేశం గౌడ్ పరామర్శించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ లావణ్య

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ సీనియర్ మంత్రివర్యులు, మాజీ తెలంగాణ రాష్ట్ర తొలి ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్ కి ఇటీవల మోకాలి మార్పిడి శస్త్రచికిత్స జరిగిన నేపథ్యంలో, హైదరాబాద్‌లోని వారి నివాసంలో కుడిపూడి వెంకట లావణ్య , అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్‌వీపీఈసీ, విశాఖపట్నం మరియు కుడిపూడి విశాలి సీనియర్ ఫిజియోథెరపిస్ట్, స్టార్ హాస్పిటల్స్, హైదరాబాద్ మర్యాదపూర్వకంగా పరామర్శించారు. ఈ సందర్భంగా వారు శ్రీ గోడిశెల రాజేశం గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. రాజేశం గౌడ్ వారి ఆప్యాయ పరామర్శకు కృతజ్ఞతలు తెలిపారు.

పులి వేషాలు, ఊరేగింపులకు పోలీసు అనుమతి తప్పనిసరి

ఎస్ఐ నరేష్ కుమార్

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల పరిధిలో జరిగే జాతరలు, ఉత్సవాలు, శోభాయాత్రలు మరియు ఇతర ప్రజా కార్యక్రమాల్లో పులి వేషాలు (పెద్ద పులుల వేషాలు) ధరించి ప్రదర్శనలు నిర్వహించాలనుకునే వారు తప్పనిసరిగా ముందస్తుగా పోలీసు శాఖ నుంచి అనుమతి పొందాలని కొడిమ్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు. అనుమతి లేకుండా పులి వేషాల ప్రదర్శనలు లేదా ఊరేగింపులు నిర్వహించడం వల్ల శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల నిర్వాహకులు ముందుగానే పోలీసు అధికారులను సంప్రదించి అనుమతులు తీసుకోవడంతో పాటు, పోలీసు శాఖ సూచించిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పోలీసుల అనుమతి లేకుండా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లయితే చట్టపరమైన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా మేకలు, గొర్రెలు లేదా ఇతర పశువులను అక్రమంగా గావ్ పట్టడం, భయభ్రాంతులకు గురిచేయడం లేదా వేధించడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరించే వారిపై జంతు సంక్షేమ చట్టాలు, ఇతర సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ, ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి పోలీసు శాఖకు సహకరించాలని ఎస్ఐ నరేష్ కుమార్ కోరారు.

వేములవాడ వార్త

అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

చందుర్తి / ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఆదివారం స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించారు ఈ సందర్భంగా తన ఉపాధ్యాయులు శరత్ చంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి నిత్యం యోగ సాధన చేయడం వలన మానసిక ప్రశాంతతతో చదువుల్లో, మంచి మార్కులు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్, అమర్నాథ్, తిరుపతి, ఝాన్సీ, స్వప్న, మమత, లావణ్య, స్వప్న, రజిత సేవాసమితి సభ్యులు మధు, రాజు, సతీష్, విజేందర్, మల్లేశం, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఆరోగ్యం

చందుర్తి సిఐ రవీందర్

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని చందుర్తి సిఐ రవీందర్ సూచించారు. ఆదివారం కోనరావుపేట మండలం మరిమడ్ల ఏకల గురుకుల పాఠశాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి, ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ దైనంద జీవితంలో యోగ సాధన భాగం చేసుకోవాలన్నారు. యోగ చేయడం వల్ల ఒత్తిడి తగ్గి, మానసిక ప్రశాంతత కలగడంతో జీవనశైలి సక్రమంగా సాగుతుందన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ, లక్ష్యాన్ని ఏర్పరచుకొని దాని సాధన కోసం నిరంతరం కృషి చేయాలన్నారు. సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ ను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించేలా పోస్టర్లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాలలో యోగ దినోత్సవ వేడుకలు

పాల్గొన ఎస్పై రమేష్

చందుర్తి / ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని పురస్క రించుకొని చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశా లలో యోగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహిం చారు, ఈ సందర్భంగా ఎస్పై రమేష్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులతో కలిసి యోగ ఆసనాలు చేశారు, ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు యోగను అలవర్చుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు, యోగా చేస్తే ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు, విద్యార్థులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారిని కల్పన పోలీస్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

మండలానికి ఆదర్శంగా నిలుస్తున్న దుబ్బపల్లి గ్రామం

బెల్ట్ షాపుల నియంత్రణకు నడుం బిగించిన వైనం

దుబ్బపల్లి దారిలోనే మరికొన్ని గ్రామాలు

మంథని ప్రభాతవార్త:



మద్యం మత్తులో యువత చెడిపోతుడంతో పాటు చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతుండటంతో గ్రామాల్లో విచ్చలవిడిగా ఉన్న బెల్టు షాపులను తొలగించాలని నిర్ణయంతో మండలంలో ని దుబ్బ పల్లి గ్రామం తీసుకున్న నిర్ణయం మండలానికి ఆదర్శంగా నిలిచింది. దుబ్బపల్లి గ్రామంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహించడంతో గ్రామంలోని యువత తో పాటు పలువురు మద్యానికి బానిస అవుతూ అప్పుల పాలవుతున్నారు. గ్రామ ప్రజలు మద్యానికి బానిసై 24 గంటలు మద్యం బెల్టు దుకాణాలు తెరిచి ఉండటంతో ఈ సమస్య ఏర్పడుతుందని భావించిన సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు తీసుకున్న నిర్ణయం నేడు మండలంలోని పలు గ్రామాలకు ఆదర్శంగా నిలిచింది. ఏప్రిల్ 2వ తేదీన దుబ్బపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజల సమక్షంలో గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం చేయాలని తీర్మానం చేశారు. ఒకవేళ గ్రామంలో మద్యం విక్రయాలు చేసిన వారికి రూ.50 వేల జరిమానా విధించనున్నట్లు తీర్మానం చేశారు. అదేవిధంగా మద్యం విక్రయాలు చేసేవారిని పట్టించిన వారికి బహుమానాలు సైతం అందించనున్నట్లు తెలిపారు. దీనితో దుబ్బపల్లి గ్రామంలో బెల్ట్ షాపులు లేకుండా పోయాయి. బెల్ట్ షాపులు లేకపోవడంతో గ్రామంలోని యువత మద్యానికి దూరం అయ్యారు. గ్రామపంచాయతీ సర్పంచ్ తీసుకున్న నిర్ణయం పట్ల ముఖ్యంగా గ్రామంలోని మహిళలు సంతోషం గా ఉన్నారు. ఇదిలా ఉండగా దుబ్బపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని మండలం లోని గాజుల పల్లె తోపాటు పలు గ్రామాలు తమ గ్రామాల్లో బెల్ట్ షాపులను నిషేధించే విధంగా తీర్మానాలు చేశారు. క్రమక్రమంగా గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకుండా పోతే గ్రామాల్లోని యువత చెడు మార్గంలో వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లే అవకాశాలు ఉన్నాయి. గ్రామాల్లో తీసుకుంటున్న ఈ నిర్ణయాలను ఎక్సైజ్ అధికారులు పోలీసులు స్వాగతిస్తూ ఆ నిర్ణయాన్ని కఠినంగా అమలు చేసే విధంగా చూస్తే మండలం లోని మరికొన్ని గ్రామాలు సైతం బెల్ట్ షాపుల రహిత గ్రామాలుగా ఏర్పాటయ్యే అవకాశాలున్నాయి.

అన్నపూర్ణ రాష్ట్రాన్ని ఎడారి రాష్ట్రంగా చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

మంత్రుల మాటలతో అయోమయానికి గురవుతున్న రైతులు

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని ప్రభాతవార్త:



పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అన్నపూర్ణగా మారిన తెలంగాణ రాష్ట్రాన్ని నేడు ఎడారి రాష్ట్రంగా మారుస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. ఆదివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతులు అన్నమో రామచంద్రా ఏందీ మా బతుకులు అనే దుస్థితిలోకి తీసుకువచ్చారని ఆయన వాపోయారు. ఎన్నికలకు ముందు అమెరికా వెళ్లిన రేవంత్‌రెడ్డి రైతులకు 24 గంటల కరెంటు అక్కర లేదు మూడు గంటలు సరిపోతదని టెన్ హెచ్‌పీ మోటార్లు పెట్టుకుంటే పంటకు సరిపడా నీళ్లు అందుతాయని చెప్పాడని గుర్తు చేశారు. అలాగే పంటకు బీమా కడుతానని చెప్పి ఉన్న రైతు భీమను తీసివేశాడని, దీంతో రాష్ట్రవ్యాప్తంగా 7600మంది రైతులు చనిపోతే ఆ కుటుంబాలకు రైతుబీమా రాకుండా ఆగిపోయందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆనాడు అన్ని పంటలకు బోనస్ ఇస్తమని చెప్పి అసెంబ్లీలో 33రకాలు మాత్రమే సాగు చేసుకోవాలని మాట్లాడి బయటకు వచ్చినంక ఏడు రకాలే అంటున్నారని, ఆ ఏడు రకాలు దిగుబడి తక్కువగా వస్తయ్ కనుకనే సాగు చేసుకోమంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే దగా మోసమని, ఏనాడు ప్రజా ప్రయోజనాల గురించి ఆలోచన చేయలేదని ఆయన అన్నారు. ఆనాడు వడ్లు కొనకపోతే ఎందుకు ఉన్నవ్ అని కేసీఆర్‌ను అన్నాడని, మరి ఈనాడు వడ్లు, మక్కలు శనిగలు కూడా కొనడం లేదని ఎద్దేవా చేశారు. హైడ్రా తీసుకువచ్చి ఎవరైనా మాట్లాడితే ఇళ్లు కూలగొడుతమంటూ బెదిరిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి మాట్లడినట్లు వడ్లు కొనకపోతే గద్దె మీద కూర్చుండే అర్హత లేదన్నట్లుగా ఈసారి రైతులు ఏ సన్నరకం వడ్లు సాగు చేసినా కొనుగోలు చేయాలని లేకపోతే గద్దె మీద కూర్చుండే అర్హత రేవంత్‌రెడ్డికి లేదన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించినట్లుగా 33రకాల సన్నాల ప్రభుత్వం ఖచ్చితంగా కొనుగోలు చేయాలని, లేకపోతే కల్లాల వద్దకు వస్తామని, ఎట్లా కొనుగోలు చేయరో చూస్తామన్నారు. రైతుబందు పథకం డబ్బులు వేసేందుకు సభలు పెట్టి వందల కోట్లు ఖర్చు చేస్తున్నారని, ఆ డబ్బులతో రైతుబంధు వేయవచ్చని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లు తెరువాలని, మీ సోషల్ మీడియాలో ఉన్న వీడియోలు చేసైనా మార్పు తెచ్చుకోవాలని సూచించారు.బిఆర్ఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు తగరం శంకర్ లాల్, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ కనవేన శ్రీనివాస్,వేముల లచ్చన్న, మాజీ ఎంపీటీసీలు ప్రసాదరావు, పెగడ శ్రీనివాస్ ,మాజీ వైస్ ఎంపీపీ వేల్పుల గట్టయ్య, యాకూబ్, పుప్పాల తిరుపతి, అసిఫ్, ధర్మేందర్, ఇర్ఫాన్, ఖలీల్ ఖాన్, జంజర్ల శేఖర్, కనకరాజు, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

పేద రైతుల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదు

బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి

ముత్తారం, ప్రభాతవార్త:



పేద రైతుల భూములు లాక్కుంటే ఊరుకునేది లేదని బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో హెచ్చరించారు. ముత్తారం మండలం దరియాపూర్‌లో గత 40 సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న అసైన్డ్ భూములను ప్రభుత్వం ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, కనీసం కారణం కూడా చెప్పకుండా బలవంతంగా లాక్కోవాలని చూడటాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రామగిరి మండలం రత్నాపూర్‌లో ఓ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం సేకరించిన అసైన్డ్ భూములకు ప్రభుత్వం చట్టబద్ధంగా నష్టపరిహారం చెల్లించిందని గుర్తు చేశారు. అదేవిధంగా దరియాపూర్‌లో ఎలాంటి నష్టపరిహారం ఇవ్వకుండా, రైతులకు సమాచారం ఇవ్వకుండా ట్రెంచ్ పనులు చేపట్టడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పేద రైతుల భూములను లాక్కోవద్దన్నారు.

సుందిల్ల లక్ష్మీ నరసింహ ఆలయానికి డిజిటల్ గడియారం అందజేత

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో గల ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు డిజిటల్ గడియారం ఆలయానికి అందజేశారు. ఆలయంలో గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి, ఆలయ చైర్మన్ కొర కొప్పుల సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా ఆదివారం డిజిటల్ గడియారం ఆలయ అర్చకులకు అందజేశారు. అనంతరం ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంట కుంట కుమార్ ఉన్నారు.



మంథని వార్త

తెలంగాణ సాధనలో జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

పిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర సాధనలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలను మరువలేనివని టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు అన్నారు. ఆదివారం మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ సిద్ధాంతకర్త, మహనీయుడు ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ వర్ధంతి కార్యక్రమంలో అయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి, సమాజానికి అందించిన సేవలను స్మరించుకున్నారు.తెలంగాణ ప్రజల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఆచార్య జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాధన శ్రీకాంత్ తో పాటు నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలు

మంథని ప్రభాతవార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి వేడుకలను ఆదివారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు స్థానిక బొక్కల వాగు వంతెన వద్ద ఉన్న జయశంకర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మోదుం పురం విజయ కుమార్ జిల్లా నాయకుడు గుండు ప్రవీణ్, నాయకులు దేవరకొండ నగేష్, కొమురోజు వేణు, సిరికొండ నాగన్న, మూగల ప్రకాష్, కాయితోజు సమ్మయ్య, బొల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

మాజీ ఎంపిపి అత్తె చంద్రమోళి



ముత్తారం, ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు విధించకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మాజీ ఎంపిపి అత్తె చంద్రమోళి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం 32 రకాల వరి ధాన్యాన్ని కొంటామని చెప్పినప్పటికీ 7 సన్న రకాలను రైతులు వేయాలని సూచించడం సరైంది కాదన్నారు. ఇప్పటికే 40శాతం మంది రైతులు వరి నారుమల్లు సాగు చేసుకున్నారని తెలిపారు. ఇప్పుడు షరతులు విధించడం ద్వారా రైతులు తీవ్రంగా నష్టపోతారని అన్నారు. ఎలాంటి షరతులు లేకుండా రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేసి, బోనస్ చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

వరుణుడి రాక కోసం.....

దుక్కులు దున్ని ఆకాశం వైపు ఆశగా చూపులు..
ఎల్‌నినోతో ఖరీఫ్‌పై ఆందోళన

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండలంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనా రైతుల ముఖాల్లో మాత్రం ఆనందం కనిపించడం లేదు. పొలాలను దుక్కులు దున్ని, విత్తనాలు సిద్ధం చేసుకుని వరుణుడి రాక కోసం ఎదురు చూస్తున్న రైతులకు వర్షాభావం కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. ఒకవైపు ఎండలు మండిపోతుండగా, మరోవైపు మేఘాలు కనిపించి కనుమరుగవుతుండటంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో మగ్గుతోంది.ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావం కారణంగా దేశవ్యాప్తంగా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. నైరుతి రుతుపవనాల వర్షపాతం దేశవ్యాప్తంగా దీర్ఘకాల సగటుతో పోలిస్తే తక్కువగా ఉండొచ్చని, ఇది వర్షాధార వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని కేంద్ర, వాతావరణ సంస్థలు ఇప్పటికే సూచించాయి. కేంద్రం కూడా తక్కువ వర్షపాతం ఉండే జిల్లాల కోసం ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు ఇచ్చింది.మండలంలోని రైతులు ఇప్పటికే వరి,పత్తి, మొక్కజొన్న, ఇతర ఖరీఫ్ పంటల సాగు కోసం పొలాలను సిద్ధం చేసుకున్నారు. అయితే ఇప్పటివరకు తొలకరి జల్లు కూడా పడకపోవడంతో విత్తనాలు వేయాలా,వేచి చూడాలా అన్న సందిగ్ధంలో ఉన్నారు. ముందుగానే విత్తనాలు వేస్తే మొలక దశలోనే తేమ లేక పంట ఎండిపోయే ప్రమాదం ఉందని, ఆలస్యంగా వేస్తే దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం, వ్యవసాయ



శాఖ అధికారులు మాత్రం ఆరుతడి పంటలు, తక్కువ వ్యవధిలో వచ్చే పంటలు, తక్కువ నీటితో సాగు అయ్యే పంటలపై దృష్టి పెట్టాలని రైతులకు సూచిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావం ఉన్న సంవత్సరాల్లో వర్షాలు మధ్య మధ్యలో ఆగిపోవడం, పొడివానలు రావడం, అధిక ఉష్ణోగ్రతలు నమోదవడం వల్ల ఖరీఫ్ పంటల దిగుబడులు దెబ్బతినే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఇతర ఆరుతడి పంటలు సాగు చేయడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.



నాకున్న వ్యవసాయ భూమి వరి సాగుకు అనుకూలంగా ఉంది దానిని సాగుకు సిద్ధం చేసి పెట్టాను ఇతరత్రా పంటలు వేస్తే దిగుబడి తక్కువగా వస్తుంది.పంట వేసే సమయం కూడా దాటిపోతుండటంతో ఏమి చేయాలో అర్థం కావటం లేదు ఎల్నినో ప్రభావం ఉంటుందని ఆరుతడి పంటలు వేయాలని వ్యవసాయాధికారులు చెపుతుండటంతో ఏ పంట వేయాలో ఆలోచిస్తున్నాను ఇప్పటికీ వర్షాలు లేకపోవటం పంట వేసే సమయం దాటిపోతుండటంతో ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితి నెలకొంది.

బోనగిరి శ్రీనివాస్ రైతు

ధర్మపురి వార్త

ఘనంగా అంతర్జాతీయ యువ దినోత్సవ వేడుకలు

ధర్మపురి,ప్రభాతవార్త





దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ధర్మపురిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ లో నివాసం ఉంటున్న ధర్మపురి వాస్తవ్యులు,దామెర జయలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దామెర రాం సుధాకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి కార్యక్రమంలో స్థానికులు అధిక సంఖ్యలో యోగ కార్యక్రమంలో పాల్గొన్నారు.యోగా ట్రైనర్ పెద్ది శివకుమార్ యోగభ్యాసకులకు వివిధ రకాల ఆసనాలతోపాటు ధ్యాన సాధన, ప్రాణాయామం చేయించారు. అనంతరం రాం సుధాకర్ రావు మాట్లాడుతూ యోగా సాధన తో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని,దేశ ప్రధాని నరేంద్ర మోడి కృషితో యోగాకు అంతర్జాతీయంగా గుర్తింపు లభించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజు కొంత సమయం యోగా సాధన కోసం కేటాయించాలని సూచించారు. అనంతరం యోగ సాధకులకు అమృత ఆహారాన్ని అందించారు. చివరగా ధర్మపురిలోని నిత్య యోగా సాధకులకు తమ ట్రస్ట్ తరఫున యోగ మ్యాట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా యోగా ట్రైనర్లు గొల్లపల్లి సుమలత, సంగి మంజుల, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి,నిత్య యోగ సాధకులు రంగ శంకరయ్య, బిజెపి నాయకులు గాజు భాస్కర్,బెజ్జారపు లవన్ తదితరులు పాల్గొన్నారు.

గాలివానకు నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

ధర్మపురి,ప్రభాతవార్త



ధర్మపురి మండలంలో ఆదివారం సాయంత్రం తీవ్ర గాలివానతో మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని ఓ వీధిలో రెండు విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కొద్దిపాటి వర్షం కురువగా గాలులు మాత్రం తీవ్రంగా వీచడంతో విద్యుత్ స్తంభాలు కింద పడిపోయాయి.అలాగే అదే గ్రామానికి చెందిన ధ్యానవేణి మల్లేష్ ఇంటి ముందు వేసుకున్న రేకుల షెడ్డు గాలికి కొట్టుక పోయాయి. గ్రామ సర్పంచ్ నలుమాసు పుష్పలత వెంటనే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించి, సహాయక చర్యల్లో పాల్గొన్నారు.

నర్సింహులపల్లి మండలేశ్వరుని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు

బీర్‌పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం నరసింహులపల్లి గ్రామం ఆధ్యాత్మిక శోభతో పులకించింది. గ్రామంలో కొలువై ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ మండలేశ్వర స్వామి వారిని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఆదివారం తన అనుచరులు, భారీ జనసందోహంతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న జీవన్ రెడ్డి గారికి అర్చకస్వాములు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ గర్భాలయంలో స్వామివారి సేవలో లీనమైన మాజీ మంత్రి, నరసింహులపల్లి మండలేశ్వరునికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు ఆయనకు తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనాలతో దీవించారు. దర్శనానంతరం ఆలయ ప్రాంగణంలో స్థానిక భక్తులు, పార్టీ శ్రేణులతో కలిసి కాసేపు ఆత్మీయంగా గడిపిన జీవన్ రెడ్డి స్వామివారి కృపతో నియోజకవర్గ ప్రజలతో పాటు, రాష్ట్ర ప్రజలందరూ బీర్ పూర్ మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో మంచి జరగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చెరుపురి సుభాష్ యాదవ్, ఏనుగు మల్లారెడ్డి, గుడిసె జితేందర్ యాదవ్ ,మసర్తి రమేష్,లక్ష్మణరావు, చెట్ల శేఖర్,కొలుముల రమణ, రీక్కుల ప్రభాకర్,బర్రె రాజన్నల తో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

వెన్నంపల్లి పాల కేంద్రం అధ్యక్షుడిగా సమ్మిరెడ్డి హ్యాట్రిక్

సైదాపూర్, ప్రభాత వార్త:



సైదాపూర్ మండలం వెన్నంపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా సారబుద్ల సమ్మిరెడ్డి ఆదివారం ముచ్చటగా మూడోసారి ఎన్నికయ్యారు. గతంలో ఆయన చేసిన అభివృద్ధి పనులు, పాడి రైతులకు అందించిన పారదర్శక సేవలే విజయానికి కారణమని రైతులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో మళ్లీ గెలిపించిన రైతులకు సమ్మిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

ప్రొఫెసర్ జయశంకర్ సార్ కు ఘన నివాళి

గొల్లపల్లి, ప్రభాతవార్త :



శ్రీ గాయత్రి మాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆద్వర్యం లో సంఘ భవనంలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ తెలంగాణ సాధన కోసం చేసిన కృషిని, ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఆయన సాగించిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పోలుకల రాజ గణేష్, విశ్వబ్రాహ్మణ యూత్ అధ్యక్షులు తిప్పర్తి కుమార్, శ్రీ కోటి, భూమయ్య, లక్ష్మణాచారి, నరసింహాచారి, ప్రభాకర్, దుంపేటి శ్రీనివాస్, యూత్ కోశాధికారి నీలకంఠం సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ ఉద్యమ పితామహుడు ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ మరియు మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, డి సి సి అధ్యక్షులు గజంగి నందయ్య, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యోగ సాధనతో శారీరక, మానసిక, దృఢమైన ఆరోగ్యం

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్
జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో
అంతర్జాతీయ యోగా దినోత్సవం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆదివారం ప్రత్యేక యోగా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొని పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగా ఆసనాలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్యమైన వరమని, ప్రతి ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని సూచించారు. నిత్య జీవితంలో యోగా సాధన చేయడం ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందడంతో పాటు ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవన విధానం అలవడుతుందని తెలిపారు.ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ఉద్యోగ బాధ్యతలు, వ్యక్తిగత ఒత్తిళ్ల మధ్య ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ఎంతో ఉపయుక్తమని పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసు శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండేందుకు యోగా అత్యంత అవసరమని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజూ కనీసం 30 నిమిషాల పాటు యోగా సాధన చేయాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు.అనంతరం యోగా శిక్షకుల ఆధ్వర్యంలో సూర్యనమస్కారాలు, ప్రాణాయామం, వివిధ యోగా ఆసనాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది యోగా ద్వారా శారీరక ఉల్లాసం, మానసిక ప్రశాంతత పొందినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

అంతర్గత శక్తిని మేల్కొల్పే అమూల్య సాధనం యోగ

జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :





అంతర్గత శక్తిని మేల్కొల్పి మానవ చైతన్యాన్ని ఉన్నతస్థాయికి తీసుకెళ్లే అమూల్య సాధనం యోగ అని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు .అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ,పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యోగ అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదని, శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే సమగ్ర జీవన విధానమని అన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించలన్నారు.నిత్య జీవితంలో యోగను భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడి తగ్గి, ఏకాగ్రత పెరిగి, ఆరోగ్యవంతమైన జీవనాన్ని గడపవచ్చని తెలిపారు.ప్రస్తుతం వేగవంతమైన జీవనశైలిలో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు యోగాభ్యాసానికి దైనందిన జీవితంలో కొంత సమయం కేటాయించాలని సూచించారు.అనంతరం యోగ గురువు శిష్యులను జిల్లా ఎస్పీ అభినందించి మెమోంటోస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు నాగేంద్రచారి, వెంకటేశ్వర్లు,సి.ఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు,మొగిలి, నటేష్,మధుకర్,ఆర్.ఐ లు మధుకర్, సురేష్, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, ఉపేందర్ ఛారి, రంజిత్, ఆర్.ఎస్.ఐ లు రాజు, శ్రావణ్ యాదవ్,శ్రీనివాస్, సాయి కిరణ్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి బొగ్గుకు పటిష్ట కంచె

ప్రతి టన్నుపై డిజిటల్ నిఘా
జీపీఎస్, ఆర్ఎఫ్ఐడీతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ
బొగ్గు చోరీల ఆరోపణలు నిరాధారం
పారదర్శక రవాణా వ్యవస్థపై ఆర్జీ1 జీఎం లలిత్‌కుమార్ వివరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:



దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌లో బొగ్గు ఉత్పత్తి నుంచి వినియోగదారుల చేతికి చేరే వరకు ప్రతి దశ అత్యాధునిక సాంకేతిక పర్యవేక్షణలోనే సాగుతోందని ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ లలిత్‌కుమార్ స్పష్టం చేశారు. ఇటీవల బొగ్గు మాయమవుతోందని, భారీ స్థాయిలో చోరీలు జరుగుతున్నాయంటూ వస్తున్న ఆరోపణలు వాస్తవాలకు పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. శనివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక విలేకరుల సమావేశంలో ఆయన బొగ్గు రవాణా, భద్రతా వ్యవస్థలపై సమగ్ర వివరాలు వెల్లడించారు.137 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణి దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ సంస్థల్లో ఒకటిగా కొనసాగుతోందని ఆయన తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, పరిశ్రమలకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేస్తూ జాతీయ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. సంస్థపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం వల్ల వేలాది మంది ఉద్యోగుల ప్రతిష్ఠ, మనోధైర్యం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.సింగరేణిలో ఉత్పత్తి అయ్యే బొగ్గులో సుమారు 85 శాతం రైల్వే మార్గం ద్వారా, 15 శాతం రోడ్డు మార్గం ద్వారా సరఫరా అవుతుందని వివరించారు. రోడ్డు మార్గంలో రవాణా చేసే ప్రతి వాహనం ఎలక్ట్రానిక్ వెయిబ్రిడ్జిల ద్వారా తూకం వేయబడుతుందని, కీతిశి ఆధారిత డిజిటల్ వ్యవస్థలో అన్ని వివరాలు నమోదు అవుతాయని తెలిపారు. నిర్దేశిత పరిమాణంలో బొగ్గు లోడింగ్ పూర్తైన తర్వాత మాత్రమే అధికారిక వేబిల్ జారీ చేసి వాహనాలను విడుదల చేస్తున్నట్లు చెప్పారు.బొగ్గు రవాణా చేసే అన్ని వాహనాలకు జీపీఎస్, జీపీఆర్ఎస్ ట్రాకింగ్ వ్యవస్థ అమల్లో ఉందని, జియోఫెన్సింగ్ సాంకేతికత ద్వారా వాహనాల కదలికలను క్షణక్షణం పర్యవేక్షి స్తున్నట్లు వెల్లడించారు. నిర్దేశిత మార్గం నుంచి వాహనం తప్పినా, అనుమానాస్పదంగా ఎక్కడైనా నిలిచినా సంబంధిత అధికారులకు వెంటనే హెచ్చరికలు చేరే విధంగా వ్యవస్థ పనిచేస్తోందన్నారు.గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లు, వెయిబ్రిడ్జిలు, స్టాక్‌యార్డులు, రైల్వే సైడింగ్లు, ఎంట్రీ ఎగ్జిట్ గేట్ల వద్ద ఆర్ఎఫ్ఐడీ ఆధారిత బూమ్ బ్యారియర్లు, వందలాది సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి లారీ, ప్రతి రైల్వే వ్యాగన్‌కు సంబంధించిన బరువు వివరాలు 'కోల్‌నెట్' వ్యవస్థలో నమోదవుతాయని, లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో తేడాలు గుర్తిస్తే సంబంధిత రవాణా కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సింగరేణి భద్రతా సిబ్బంది, ఫ్లయింగ్ స్క్వాడ్లు, చెక్‌పోస్టులు, టాస్క్‌ఫోర్స్ బృందాలు నిరంతరం గస్తీ నిర్వహిస్తున్నాయని, హోలోగ్రామ్ చలానాలు, డిజిటల్ రికార్డింగ్, ఆకస్మిక తనిఖీలతో బొగ్గు రవాణాను పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. "ప్రతి టన్ను బొగ్గు డిజిటల్ పర్యవేక్షణలోనే ఉంటుంది.. ప్రతి రవాణా భద్రతా నిఘాలోనే సాగుతుంది. పారదర్శకత, బాధ్యత, సాంకేతికతే సింగరేణి బొగ్గు నిర్వహణకు మూల సూత్రాలు" అని జీఎం లలిత్‌కుమార్ స్పష్టం చేశారు.

గ్రామ దేవతలకు జలాభిషేకం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం కందుగుల గ్రామంలో ఆదివారం వానలు కురవాలని కోరుతూ మహిళలు గ్రామ దేవతలకు, కప్పతల్లి కి జలాభిషేకం నిర్వహించారు. వానకాలం ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నప్పటికి వర్షాలు పడకపోవడంతో కందుగుల గ్రామానికి చెందిన ప్రజలు వరుణ దేవుడికి పూజలు చేయాలని నిర్ణయించి ఆదివారం మహిళలు ప్రతి ఇంటి నుండి నీటితో బిందెలు తీసుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం నిర్వహించారు. పోచమ్మ దేవాలయంలో సైతం పూజలు నిర్వహించిన అనంతరం జలాభిషేకం చేశారు.గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

◗నిరుపేదలకు మెరుగైన వైద్యం ◗ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అభివృద్ధి సంక్షేమం రెండు దృష్టిలో పెట్టుకొని ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణం మరియు అర్బన్ ,రూరల్ మండలానికి చెందిన 74 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 19 లక్షల 40 వేల రూపాయల విలువైన చెక్కులను,48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ షాది ముభారక్ పథకం ద్వారా మంజూరైన 48 లక్షల రూపాయలు విలువగల చెక్కులను పంపిణీ చేసి,చీర కానుకగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అంతకుముందు తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు.ఎమ్మేల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు సమానంగా అమలు చేస్తున్నాం.సీఎం సహాయనిధి పేదలకు వరం.కళ్యాణ లక్ష్మీ పథకం అమలు తో పెళ్లి చేసిన పేదింటి తల్లులకు ఆర్థిక ప్రయోజనం .జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులో ఉంది.ప్రజలు ఉపయోగించుకోవాలి. 60 కోట్ల నిధులు మంజూరు తో జగిత్యాల మెడికల్ కళాశాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రాష్ట్రం లో ఎక్కడాలేని విదంగా 14 పల్లె దవాఖాన లు తీసుకువచ్చిన కరీంనగర్ కు దీటుగా 235 కోట్ల తో దవాఖాన నిర్మిస్తున్నాం.గెలిపించిన ప్రజలకు అభివృద్ధితో వారి రుణం తీర్చుకుంట...ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గజంగి నందయ్య,మున్సిపల్ చైర్మన్ సమింద్ల వాణి శ్రీనివాస్, ఏఎంసి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, టిపిసిసి సెక్రటరీ బండ శంకర్,జిల్లా మండల సర్పంచుల ఫోరం బొలిశెట్టి గంగారెడ్డి,కట్ట రాజేందర్,మాజీ చైర్మెన్ దామోదర్ రావు,నాయకులు గట్టు సతీష్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం,చాంద్ పాషా,మైనార్టీ జిల్లా అధ్యక్షులు మన్సూర్,బాలే శంకర్,జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, గంగాధర్,కౌన్సిలర్ లు,సర్పంచులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగ విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్ వితరణ...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్య సాయి ఆశ్రమంలోని మానసిక దివ్యాంగ విద్యార్థులకు ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన పచ్చిక నరసింహారెడ్డి మాధవి దంపతుల ఏకైక కుమారుడు పచ్చిక నాగపాణి



జ్ఞాపకార్థం సాయి ఆశ్రమంలోనీ దివ్యాంగ విద్యార్థుల తాగునీటి సౌకర్యం కొరకు 16 వేల రూపాయల విలువ గల వాటర్ ప్యూరిఫైయర్ ను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు మాట్లాడుతూ పచ్చిక నాగపాణి ఆ పరమాత్ముని సన్నిధిలో ఆయన ఆత్మ ప్రశాంతంగా ఉండాలని, ఆ భగవంతుని సన్నిధిలో ఆయన ఆనందంగా,సేద తీరాలని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వాటర్ ప్యూరిఫైయర్ ను వితరణ చేసినందులకు పచ్చిక మాధవి కి మా పేరెంట్స్ కమిటీ తరపున ఆశ్రమ వ్యవస్థాపకులు బుచ్చి రాములు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్ ఎం పి... పిఎం పి కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా నరసింహ రాజు.

వీణవంక, ప్రభాత వార్త:

కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఆర్ ఎం పి,పి ఎం పి ల జిల్లా అసోసియేషన్



ఆధ్వర్యములో ఆదివారం జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగావీణవంక మండలము చల్లూరు గ్రామానికి చెందిన చెన్నమాధవుని నరసింహ రాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి గా జమ్మికుంట మండలం ధర్మారం గ్రామానికి పైడిపల్లి భీమన్న, జిల్లా కోశాధికారిగా కొల్లా సంజీవ రెడ్డి లను ఎన్నుకొన్నట్లు నరసింహరాజు తెలిపాడు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ ఆర్ ఎం పి, పి ఎం పి ల సమస్య పరిష్కారంతో వారి అభ్యున్నతికై కృషి చేస్తామని వివరించారు.

జిల్లా జైలులో యోగా డే

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా జైలులో యోగ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఖైదీల శారీరక మానసిక ఆధ్యాత్మిక శ్రేయస్సు పెంపొందించింది ఎందుకు ఈ శిక్షణ కార్యక్రమం 8 రోజులపాటు నిర్వహించారు. ఖైదీలను ఆరోగ్యకరమైన జీవనశైలి మానసిక ప్రశాంతత ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు యోగ ధ్యానం వ్యక్తిత్వ వికాసానికి సంబంధించిన శిక్షణ ఎనిమిది రోజులపాటు కొనసాగింది. నేను పర్యవేక్షణ అధికారి విజయ డైని ఆధ్వర్యంలో కొనసాగిన శిక్షణ కార్యక్రమం అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఆదివారం ముగించారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు గంగిశెట్టి అరుణ్ కుమార్, సుధీర్, అంజిబాబు, జైలు వైద్యాధికారి వేణుగోపాల్ జైలర్లు లక్ష్మీ నారాయణ, సుధాకర్ రెడ్డి , అజయ్ అనిల్, సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.




గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ధ్యేయం

-- వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ దొంత సుధాకర్

సైదాపూర్, ప్రభాత వార్త:

గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ అన్నారు. ఆదివారం మండలంలోని దుద్దనపల్లి గ్రామంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో సైదాపూర్ మండలం నుండి కరీంనగర్ జిల్లా కేంద్రానికి నూతన బస్సు సౌకర్యం కల్పించేందుకు దుద్దనపల్లి గ్రామంలో కరీంనగర్ కు నూతన ఆర్టీసీ బస్సు సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ బస్సు కరీంనగర్ నుండి మానకొండూరు, ముంజంపల్లి, పోరండ్ల, మన్నెంపల్లి, మల్లాపూర్, పోలంపల్లి, మొగిలిపాలెం, రేకొండ, బొమ్మనపల్లి, దుద్దెనపల్లి, ఎక్లాస్‌పూర్, సోమారం చౌరస్తా మీదుగా సైదాపూర్ మండల కేంద్రానికి చేరుకోవడం జరుగుతుందని, మళ్లీ తిరిగి సైదాపూర్ నుండి దుద్దనపల్లి, బొమ్మనపల్లి, రేకొండ, మొగిలిపాలెం, పోలంపల్లి, మల్లాపూర్, మన్నెంపల్లి,పోరండ్ల, ముంజంపల్లి, మానకొండూరు మీదుగా తిరిగి కరీంనగర్ కు చేరుకుంటుందని తెలియజేశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరూ ఇట్టి బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిరోజు రాకపోకల విషయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఈ కొత్త బస్సు సర్వీసును అందుబాటులోకి తీసుకొచ్చామని, ఈ సేవతో ప్రజలకు సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు వారి ప్రయాణాలు మరింత సౌకర్యవంతంగా ఉన్నాయని అన్నారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల లక్షలాదిమంది మహిళలు, విద్య, ఉపాధి వ్యాపారం కుటుంబ అవసరాల కోసం ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ప్రయాణించే అవకాశం పొందుతున్నారని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక సాధికారతకు ఈ పథకం ఎంతో దోహదపడుతుందని, అంతేకాకుండా మండలంలోని ప్రతి గ్రామానికి మెరుగైన రవాణా అనుసంధానం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని రవాణా సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. తమ చిరకాల కోరికను నెరవేర్చిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు మండల ప్రజలు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్సు కరీంనగర్ నుండి సైదాపూర్ కు ఉదయం 6 గంటలకు బయలుదేరి సైదాపూర్ కు చేరుకుంటుందని, మళ్లీ సైదాపూర్ నుండి 9 గంటలకు కరీంనగర్ కు బయలుదేరడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, సింగిల్ విండో వర్సనల్ ఇంచార్జీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, మండల యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఆయా గ్రామాల స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

-- హుజురాబాద్ బస్టాండ్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

రాష్ట్రంలో మహిళల ఆర్థిక, సామాజిక సాధికారతకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తోందని, వారు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించి ముందుకెళ్లేలా విస్తృత అవకాశాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఉద్ఘాటించారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా ఆయన హుజురాబాద్ పట్టణంలోని ఆర్టీసీ బస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షించారు. ఈ తనిఖీలో భాగంగా మంత్రి బస్టాండ్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, ప్రయాణికులతో నేరుగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా బస్సుల రాకపోకల సమయపాలన, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం తదితర మౌలిక వసతులపై అధికారులను ఆరా తీశారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మరింత మెరుగైన సేవలు అందించాలని, బస్సుల నిర్వహణలోనూ, సౌకర్యాల కల్పనలోనూ ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని సంబంధిత అధికారులను ఆయన కఠినంగా ఆదేశించారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం మాత్రమే కాకుండా, భవిష్యత్తులో వారిని ఏకంగా బస్సుల యజమానులుగా తీర్చిదిద్దే దిశగా కూడా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మంత్రి పర్యటనలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని, జిల్లా అధికార ప్రతినిధి నేరెళ్ల మహేందర్ గౌడ్, దేవస్థాన కమిటీ చైర్మన్ కొలిపాక శంకర్, మేకల తిరుపతి, దశరథం, కౌన్సిలర్లు ఖాళిద్ హుస్సేన్, మొగిలి, గోస్కుల రాజ్ కుమార్, సొల్లు సునీత, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్ తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



24న ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముందు ధర్నా

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 24వ తేదీన ఎమ్మెల్యేల క్యాంపు ఆఫీసుల ముందు ధర్నాలు నిర్వహిస్తామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ లో సంఘ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికి గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. ఎన్నికల ముందు తన మేనిఫెస్టోలో పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి, ఇప్పటికి అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దృష్టికి, విన్నపాలు చేసినప్పటికి ప్రభుత్వంలో ఎలాంటి చలనం లేదని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సదుపాయం అందించాలని అనేక ఏళ్ల తరబడి పోరాడుతున్నప్పటికి ప్రభుత్వాలు మారుతున్న గాని పంచాయతీ కార్మికుల జీవితాలలో, జీతాలలో ఎలాంటి మార్పు రాలేదని ఆరోపించారు. పల్లెలను శుభ్రంగా ఉంచి గ్రామీణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న పంచాయతీ కార్మికుల శ్రమను ప్రభుత్వం గుర్తించకపోవడం దుర్మార్గమని, ఇచ్చేదే రూ. 9,500 వేతనం దానిని కూడా ప్రతి నెల ఇవ్వకుండా రెండు నెలలు, ఆరు నెలలకు ఒకసారి చెల్లిస్తుందని అన్నారు. పత్రికలలో, మీడియా ఛానల్లో మాత్రం ప్రతి నెల ఒకటో తారీకు వేతనాలు చెల్లిస్తాం, ప్రభుత్వమే ప్రతి నెల పంచాయతీ కార్మికులకు 50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని భారీగా ప్రకటనలు ఇచ్చుకొని కార్మికులను మోసం చేయడం తప్పితే ఇంకోటి కాదన్నారు. రాష్ట్ర కమిటి పిలుపు మేరకు దశలవారీగా ఆందోళనలు చేపడుతున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే చలో ప్రజా భవన్ ముట్టడి చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాశిపాక శంకర్, ఎలుకపెల్లి సారయ్య, కమిటి సభ్యులు వడ్లూరి లక్ష్మినారాయణ, బోయిని స్వరూప, రుద్రారం నాంపల్లి, రామగిరి మల్లయ్య, బండ సమ్మయ్య, ఎల్లయ్య, ఇమ్మటి శ్రీకాంత్, చొప్పదండి బిక్షపతి, ఆకునూరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



యోగతోనే సంపూర్ణ ఆరోగ్యం

జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి



.మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త: ప్రతి రోజూ యోగ చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ఆదివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యోగ అనేది సంవత్సరానికి ఒక్కరోజు కాకుండా ప్రతిరోజూ చేయాల్సిన ఆరోగ్య నియమం అని అన్నారు. యోగతో శారీరక మరియు మానసిక ఆరోగ్యం సాధించవచ్చన్నారు. అంతకుముందు యోగ గురూజీ డా. గుండేటి రాజ రత్నాకర్ వివిధ యోగ ఆసనలు వేయించడంతో పాటు ఎలాంటి ఆసనం వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో వివరించారు. న్యాయవాదులకు ఉచితంగా యోగ నేర్పించడానికి తాను ఎల్లవేళలా సిద్ధంగా ఉన్నానని అన్నారు. అనంతరం యోగ గురువు రాజారత్నాకర్ ని బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాసన్, ఏలేటి నరేందర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, కాజీపేట స్రవంతి, యం. సుమలత, పుప్పాల లింబాద్రి, పసునూరి శ్రీనివాస్, తోగిటి రాజశేఖర్, బిగుల్లా శంకర్, గజేల్లి రాందాస్, రాంపల్లి జగన్, ఓగులపు శేఖర్, మన్నె గంగాధర్, గుమ్మడి రాజేశ్వర్ గౌడ్, తుల రాజేందర్, సీనియర్ సూపరేంటెండెంట్ మురళి మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలు

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



పట్టణంలోని జువ్వాడి భవన్‌లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రైసుద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మన్ మైలారపు లింబాద్రి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం జువ్వాడి కృష్ణారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ జువ్వాడి కృష్ణారావు ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన నాయకుడని కొనియాడారు. ఆయన రాజకీయ ప్రస్థానం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసిన నాయకుడిగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పసర యూత్ గ్రౌండ్ సాధించే వరకు నిద్రపోం

గోవిందరావుపేట ప్రభాతవార్త పసర: మైదానం కోసం యూత్ వేసిన మొదటి అడుగే చరిత్ర సృష్టించింది. ఆదివారంపసర గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కీలక సమావేశంలో యువతంతా ఒక్కటై "గ్రౌండ్ మాదే, సాధించేదాకా వదిలే ప్రసక్తే లేదు" అంటూ నినదించారు. ఈ పోరాటాన్ని ఉధృతం చేసేందుకు వచ్చే ఆదివారం సీనియర్ క్రికెటర్లు, గ్రామ యూత్ కమిటీలు, యువకులంతా భారీ సమావేశం నిర్వహించనున్నారు. అంతేకాదు, కేవలం గ్రౌండ్‌తో ఆగకుండా గ్రామ సమగ్రాభివృద్ధే ధ్యేయంగా "పసర సేవా సమితి" అనే నూతన యూత్ అసోసియేషన్‌ను ఆదివారం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. "ఆటకు మైదానం కావాలి, ఊరికి అభివృద్ధి కావాలి రెండూ సాధిస్తాం" అని యువత ప్రతిజ్ఞ చేసింది.ఏడ్డింగ్ పంచ్: బ్యాటు పట్టిన చేతులతోనే వినతి పత్రం పట్టాం. మా మైదానం మాకు ఇవ్వకపోతే, మా గొంతు ఊరంతా వినిపిస్తుంది. ఇది ఆట కోసం మొదలైన పోరాటం కాదు, పసర భవిష్యత్తు కోసం మొదలైన ఉద్యమం. గ్రౌండ్ ఇచ్చేవరకు పసర యూత్ నిద్ర పోమని అంటున్నారు.

స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,

వెలమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావులకు వినతి

స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగళ మహేష్.





మెట్‌పల్లి డివిజన్,ప్రభాతవార్త: స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మెటుపల్లి స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగళ మహేష్ అన్నారు.ఈసందర్భంగా రాష్ట్ర స్వర్ణకార సంఘం పిలుపు మేరకు శనివారం పట్టణంలోని స్వర్ణకార,మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం, సిల్వర్ జ్యువలరీ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో తమ దుకాణాలు బందు చేసి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయం నుండి ర్యాలీగా వెళ్లి..కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ నివాసంలో,జువ్వాడి భవన్ లో వారి సిబ్బంది కి వినతిపత్రం అందచేసి వారికి ఫోన్ ద్వారా వివరించడం జరిగింది.అలాగే ఆర్డీవో నరసింహ రావు కు సైతం తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని వినతిపత్రం అందచేశారు.ఈసందర్భంగా స్వర్ణకార సంఘం అధ్యక్షులు వంగళ మహేష్ మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్రం సాధించడంలో విశ్వబ్రాహ్మణ స్వర్ణకారుల పాత్ర గణనీయమైనదని, సాధించిన తెలంగాణలో స్వర్ణకారుల బతుకులు బాగుపడతాయని అనుకున్నాము,కానీ నేడు స్వర్ణకారుల పరిస్థితి నానాటికి దిగజారిపోత్తు దని పేర్కొన్నారు.కార్పొరేట్ వారు పెద్ద ఎత్తున పెట్టుబడులతో జువెలరి షాపులు నెలకొల్పుతూ, మోసపూరిత ఆర్భాటపు ప్రకటనలు చేస్తూ స్వర్ణకారులను దెబ్బతీస్తున్నారని, దయచేసి మా వినతులు మన్నించి స్వర్ణకారులనుఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. వినతులు..1. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి పాలక మండలి నియమించాలి.2. జి.వో. 272ను సవరణ చేసి పటిష్టంగా అమలు పరిచి స్వర్ణకారులను దొంగ బంగారం రికవరీల నుండి కాపాడాలి.3. 50 సం.రాలు దాటిన స్వర్ణకార వృత్తిదారులకు గీత, నేత కార్మికులకు ఇచ్చేవిధంగా రూ. 5,000/ పింఛన్ మంజూరి చేయాలి.పై డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లకు సైతం విన్నవించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో స్వర్ణకార సంఘం కార్యదర్శి తోగిటి విద్యాసాగర్, ఉపాధ్యక్షులు శ్రీపాద సతీష్, సహాయ కార్యదర్శి కలికోట లక్ష్మణ్,మెటుపల్లి వెండి బంగారు వర్తక సంఘం అధ్యక్షులు బెజ్జారపు నవీన్,కార్యదర్శి తిప్పర్తి వెంకటేష్, ఉపాధ్యక్షుడు గాలిపల్లి నాగరాజు, కోశాధికారి ఇల్లెందుల ఉదయ్,సహాయ కార్యదర్శి తోగిటి నరేష్, సిల్వర్ జువెలరీ మర్చంట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు బెజ్జారపు రఘునాథ్,కార్యదర్శి కోటగిరి తిరుమల్, కోశాధికారి తునికి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి ఘనంగా మొక్కులు చెల్లించుకున్న గ్రామస్తులు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :





మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించి గ్రామస్తులు ఘనంగా మొక్కులు చెల్లించు కున్నారు. పెద్దమ్మ తల్లి ప్రతి ఐదేళ్లకోసారి వర్షాకాలానికి ముందు (మృగశిర కార్తె అనంతరం) అద్దకానికి వెళ్లి రావడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా అమ్మవారిని అద్దకానికి తీసుకెళ్లి, గత ఆదివారం ఊరేగింపుగా గ్రామానికి తీసుకువచ్చి పునఃప్రతిష్ఠ నిర్వహించారు. పునఃప్రతిష్ఠ అనంతరం గ్రామస్తులంతా అమ్మవారికి బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకొని వనభోజనాలు నిర్వహించడం ఇక్కడి సంప్రదాయం. గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాల సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు అధిక దిగుబడి ఇవ్వాలని అమ్మవారిని ప్రార్థించారు. గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో వలను అలంకరించి (గొల్లెం) ఊరేగింపుగా తీసుకోవచ్చారు. అంతకుముందు గ్రామస్తులు సమీపంలోని గోదావరి నది నుంచి మేనతాళ్ల మధ్య గోదావరి జలాలను తీసుకువచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాస శ్రావణ్ కుమార్, ఉప సర్పంచ్ ముక్కెర సతీష్, వార్డు సభ్యులు బంధం బాపు గుట్టయ్య, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు చిన్న భూమయ్య, మాజీ వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ లోక నరేందర్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిట్యాల భూమారెడ్డి, ప్రధాన కార్యదర్శి బోడ రమేష్, గ్రామ పెద్దలు బోడ లింగారెడ్డి, రాజేశుని రవీందర్, నరేందర్, మధు, కరుణాకర్, కాటిపెల్లి రాజారెడ్డి, ఏనుగు పెద్ద ముత్యంరెడ్డి, వివిధ కుల సంఘాల సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పెద్దమ్మ తల్లి ఆశీర్వాదం పొందారు.

మంత్రి సీతక్క ఎదుగుదల ఓర్వలేకనే ఆరోపణలు

బహిరంగ చర్చకు సిద్ధం.

డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్



ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త, జూన్ 21: మంత్రి దనసరి అనసూయ సీతక్కపై అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని, ఇసుక అక్రమాలపై చేసిన వ్యాఖ్యలకు ఆధారాలు ఉంటే బహిరంగంగా నిరూపించాలని ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సవాల్ విసిరారు.ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఇసుక రవాణా ప్రభుత్వం జారీ చేసిన అనుమతులు, నిబంధనల ప్రకారమే జరుగుతోందని తెలిపారు. గిరిజనుల ఉపాధి, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇసుక సొసైటీలకు అనుమతులు ఇచ్చినట్లు పేర్కొన్నారు. మంత్రి సీతక్కపై కొందరు బీఆర్ఎస్ నేతలు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించిన అశోక్, జిల్లాలో 12 కోట్ల క్యూబిక్ మీటర్ల ఇసుక అక్రమ రవాణా జరిగిందని, వేల కోట్ల రూపాయల అక్రమ సంపాదన జరిగిందని చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు.అడవి నుండి అసెంబ్లీ వరకు స్వశక్తి తో ఎదిగిన ఆదివాసి బిడ్డ సీతక్క ఎదుగుదలను ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు.ఈ అంశంపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి షిఫ్ట్ తొలగింపు అనుమతులు గత ప్రభుత్వ హయాం లోనే మంజూరయ్యాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మంత్రి సీతక్క నిరంతరం కృషి చేస్తున్నారని, ఆమెపై ఆధారాలు లేని ఆరోపణలు చేయడం తగదన్నారు.సామాజిక మాధ్యమాల ద్వారా అసత్య ప్రచారం చేయకుండా, ఏవైనా ఆరోపణలు ఉంటే సంబంధిత ఆధారాలతో ప్రజల ముందుకు రావాలని సూచించారు. ప్రజా ప్రతినిధులపై వ్యక్తిగత విమర్శలు కాకుండా వాస్తవాల ఆధారంగా చర్చ జరగాలని అన్నారు.ఈ సమావేశంలో ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుడ్డా భూముల వేలానికి వ్యతిరేకంగా బీజేపీ ముట్టడి

జూన్ 21, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్:

ఆదాయం కోసం అప్పులు చేయడం, ఆస్తులు అమ్మడం కాంగ్రెస్ పాలనకు సిగ్గుచేటు అని బీజేపీ రాష్ట్ర నాయకురాలు రావు పద్మ రెడ్డి అన్నారు. ప్రభుత్వ కుడా భూముల వేలం నోటిఫికేషన్‌ను రద్దు చేయకుంటే పోరాటం ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వరంగల్ కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పరిధిలోని అత్యంత విలువైన ప్రభుత్వ భూములను, ముఖ్యంగా ఇటీవల ఁకుడ్డా విడుదల చేసిన వేలం నోటిఫికేషన్‌లోని హనుమకొండ బాలసముద్రం ప్రైమ్ కమర్షియల్ ప్లాట్లను వేలం వేయాలని చూస్తున్న రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆదివారం బీజేపీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ వేలం పాటను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు శ్రీ కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు హనుమకొండలోని ఁకుడ్డా కార్యాలయాన్ని ముట్టడించారు. కుడా కార్యాలయంలోకి వెళ్తున్న బీజేపీ నాయకులను, కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత, తోపులాట చోటుచేసుకుంది. పోలీసుల అతి ఉత్సాహం మరియు తోపులాట కారణంగా పలువురు బీజేపీ కార్యకర్తల బట్టలు చినిగిపోయాయి. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడంపై నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు ప్రభుత్వ భూములను అమ్ముకుంటూ ఆదాయం సమకూర్చుకోవాలని చూడడం దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, వేలం పాటల ద్వారా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. హనుమకొండ నడిబొడ్డున



ఉన్న విలువైన భూముల వేలం వ్యవహారానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఈ వేలం నోటిఫికేషన్‌ను రద్దు చేయకపోతే రాబోయే రోజుల్లో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ భారీ ముట్టడి కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నేతలు చాడ స్వాతి రెడ్డి, రాష్ట్ర ఓబీసీ మోర్చ ఉపాధ్యక్షులు కందగట్ల సత్యనారాయణ, జిల్లా నాయకులు సంద్ర మధు, తోపుచెర్ల అర్చన, రత్నా లక్ష్మి, జరీనా, ఆకుల శ్రీకాంత్, కూతురు రాజు, బొమ్మసాని అనిల్, కేతిపెల్లి సంపత్ రెడ్డి, అరణ్య రెడ్డి, కొండెం రవీంద్ర రెడ్డి, అలాగే డివిజన్ నాయకులు కళ్యాణ్, ఉడుతల మురళి, ఆడెపు రాజు, ప్రసాద్, శ్రీకాంత్, రేణుకుంట్ల కల్యాణ్, శ్రావణ్, మహేందర్ పటేల్, మంతూర్తి శ్రీకాంత్ యాదవ్, బీజేపీ ముఖ్య నాయకులు డి.అమర్నాథ్ రెడ్డి, మామిడాల నరేందర్, కాయిత రాజ్ కుమార్, పిట్టల రమేష్, బండి భాస్కర్, అనిల్, కవిత, తులసి, స్వర్ణ తదితర నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని నిరసన తెలిపారు

ఎమ్మెల్యే కవ్వంపల్లి, కలెక్టర్ కృషితో రోడ్డు మరమ్మత్తులు

లింగాపూర్ నుండి లక్ష్మీపూర్ గ్రామం వరకు తాత్కాలిక మరమ్మత్తులు

వెల్ది సర్పంచ్ కిషన్ రావు

మానకొండూర్, ప్రభాతవార్త :

మండలంలోని వెల్ది గ్రామంలో గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్, గ్రామ నేతలతో కలిసి ప్రధాన రోడ్డు తాత్కాలిక మరమ్మత్తుల పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ రావు మాట్లాడుతూ.. మానకొండూరు నుండి వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి అయిన లింగాపూర్, వెల్ది, లక్ష్మీ ్మపూర్ గ్రామాలకు వెళ్లే ప్రధాన రోడ్డు గత బిఆర్ఎస్ పాలనలో నిర్మాణానికి నోచుకోకపోవడంతో గుంతల రోడ్లపై వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రధాన రహదారిని నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు, జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా కు ఇటీవల వినతి పత్రం అందజేయడంతో స్పందించి, జిల్లా కలెక్టర్ నిధుల ద్వారా రూ. 15 లక్షలతో లింగాపూర్ నుండి లక్ష్మీ ్మపూర్ గ్రామం వరకు తాత్కాలిక మరమ్మత్తులు (వెయిట్ మిక్స్‌ింగ్) చేపట్టాలని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు నిర్మాణ పనులను చేపడు తున్నట్లు తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇబ్బంది కలగకుండా కలెక్టర్ తాత్కాలిక మరమ్మత్తుల పనులు చేపట్టాలని జిల్లా యంత్రా ంగానికి ఆదేశించినట్లు తెలిపారు. వేగురుపల్లి కి వెళ్లే ప్రధాన రహదారి మరమ్మత్తులు పూర్తయితే గ్రామాల ప్రజలకు కొంత ఊరట లభిస్తుందని, దీంతో వాహనాదారులకు ఇబ్బంది లేకుండా ప్రయాణించవచ్చని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లికి, జిల్లా కలెక్టర్ కు పలు గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నూతి శ్రీనివాస్, ననుమల బాపు రావు, మాషం ఎల్లయ్య, గంప చంద్రమోళి, తాళ్లపల్లి చంద్రయ్య, ఆరెల్లి సాయి, రోడ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.



నిరుపేదల గుడిసెలు కూల్చివేయడం సరికాదు

జూన్ 21, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్:

సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా)ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవిహనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో నిరుపేదలు ఏర్పాటు చేసుకున్న గుడిసెలను కూల్చడం సరికాదని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. గత ఐదేళ్ళుగా నివాసం ఉంటున్న 350 కుటుంబాల పేదలను నిరాశ్రయులు చేసి వేల రూపాయలను నష్టపరిచిన ప్రభుత్వ చర్య దుర్మార్గపూరితమని వారు ఆ ప్రకటన లో అగ్రహం వ్యక్తంచేశారు. హనుమకొండ జిల్లా గుండ్ల సింగారంలో శనివారం ఉదయం పోలీసులు, అధికారులు వందలాది మంది పేదల గుడిసెలను కూల్చి వేశారని, దీంతో గుండ్ల సింగారంలో రోజంతా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయన్నారు. శనివారం ఉదయం 5 గంటలకు హనుమకొండ ఆర్డీవో వెంకటేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది సుమారు 200 మంది పోలీసుల బందోబస్తుతో గుడిసెల తొలగింపు ప్రక్రియ చేపట్టటం నిరుపేదల ఏడుపులు, పెడబొబ్బెలతో యుద్ధ వాతావరణం నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ నాయకులు, గుడిసె వాసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా తమకు కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని, అడ్డుకుంటే లీగల్ సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులు హెచ్చరించటం, గుడిసె వాసులు. నిన్న ఉ.4 గం.కే అధికారులు రాగా పిల్లలు ఉన్నారని చెప్పినా వినిపించుకోలేదని, మహిళలం అని చూడకుండా నెట్టేవేయటం ప్రజా పరిపాలన అంటే ఇదేనా ? అని అన్నారు . పేదలు ఇంట్లో ఉండగానే రేకులు కూలగొట్టడం, ఇండ్లను నేలమట్టం చేయటం చుసిన పేదలు మమ్మల్ని ఇక్కడే చంపండి.. కదిలేదు లేదుఖి అంటూ చేసిన ఆర్తనాదాలు, ఆవేదన అరణ్య రోదనగానే మిగిలిందన్నారు. అధికారులు పేదలకు నిలువనీడ లేకుండా కూల్చినా మండుటెండలోనే గుడిసెలు తొలగించిన ప్రాంతంలోనే పేదల నివాసాలు కోల్పోయిన కుటుంబాలలోని చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.. తమకు ప్రత్యామ్నాయ నివాసం కల్పించాలని బాధితులు ప్రభుత్వాన్ని కోరుతున్నా సమాధానం ఎవరు చెప్తారని అన్నారు.తమ గుడిసెలను కూల్చి వేసినా తాము ఆ భూమి వదలబోమని పోరాడుతున్న వారికి మా సీపిఐ (ఎంల్)మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ మద్దతుగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జోక్యం చేసుకొని అర్హులైన గుడిసె వాసులందరికీ పట్టాలు ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ కమిటీ కోరుతుంది.

మడలేశ్వర స్వామి పట్నాలు, బోనల పండు

మానకొండూరు, ప్రభాతవార్త :

మండలంలోని లక్ష్మీ ్మపూర్ గ్రామంలో ఆదివారం గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో మడలేశ్వర స్వామి పట్నాలు బోనాల పండుగను ఆదివారం వైభవంగా నిర్వహించారు. ముందుగా గ్రామ దేవత పోచమ్మ తల్లి బోనాలు చేపట్టారు. గ్రామంలోని రజక సంఘం ఇంటింటా బోనం చేపట్టి ర్యాలీగా బయలుదేరి మడలేశ్వర స్వామికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నగునూరి సంపత్, పున్నం ఓదెలు, కుమార్, రాజయ్య, బక్కయ్య, తిరుపతి, అంతగిరి ఓదెలు, కులస్తులు పాల్గొన్నారు.



తెలంగాణ తైక్వాండో అసోసియేషన్,సభ్యునిగా మాతంగి.ప్రవీణ్

కాజిపేట్ మండల్ జూన్21(ప్రభాతవార్త)



హన్మకొండ జిల్లా కాజీపేట మండల టేకులగూడెం కు చెందిన,మాతంగి.ప్రవీణ్, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్‌లో అనుబంధ సభ్యునిగా నియామక పత్రం అందుకున్నారు.మాతంగి.ప్రవీణ్ కుక్కివాన్ నుండి బ్లాక్ బెల్ట్ 3వ డాన్ అర్హత పొందారు.టైక్వాండో కళలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి అనుమతి కలిగి ఉన్నారు.మాతంగి.ప్రవీణ్‌ను అర్హత కలిగిన శిక్షకుడిగా గుర్తించి, తెలంగాణ రాష్ట్రంలోని హన్మకొండ జిల్లాలో శిక్షణా తరగతులు నిర్వహించడానికి తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అన్ని ఈవెంట్లలో పాల్గొనడానికి మాతంగి.ప్రవీణ్ కి, అతని విద్యార్థులకు కూడా తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే తరగతులు ఈవెంట్లలో పాల్గొనడానికి, అనుమతి ఇచ్చామని తెలంగాణ తైక్వాండో,అసోసియేషన్,ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి,గ్రాండ్,మాస్టర్ఎ.ప్రవీణ్ కుమార్,బ్లాక్ బెల్ట్ 6వ డాన్,తెలిపారు.తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ లో నియామక పత్రాన్ని అందించిన జనరల్ సెక్రెటరీ ఏ.ప్రవీణ్ కుమార్ కి మాతంగి.ప్రవీణ్ కృతజ్ఞతలు తెలిపారు.

హాఫ్ సారీ వేడుకలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా.రాఘవ రెడ్డి

కాజిపేట్ మండల్ జూన్21(ప్రభాతవార్త)



హనుమకొండ జిల్లా మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్‌లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు కడియం.శ్రీహరి మనువరాల్లు అనన్య,అక్షర నూతన ఫల పుష్పలంకరణ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా.రాఘవ రెడ్డి పాల్గొన్నారు. భారతీయ,సంస్క ృతి,సంప్రదాయాలను ప్రతిబింబించే హాఫ్ సారీ వేడుకలు కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు.బాలికలు జీవితంలో కొత్త దశలోకి అడుగుపెడుతున్న ఈ శుభ సందర్భం కుటుంబాలకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.అనంతరం అనన్య,అక్షరలను ఆశీర్వదించిన జంగా.రాఘవ రెడ్డి,వారు విద్య, వ్యక్తిత్వ వికాసం,భవిష్యత్ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.సమాజంలో సంప్రదాయాలకు,ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను ఘనంగా,నిర్వహి ంచడం,అభినం దనీయమని,తెలి పారు.ఈకార్యక్రమంలో,కుటుంబ,సభ్యులు,బంధుమిత్రులు,స్థానిక,ప్రజాప్రతి నిధులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో ఆహ్వానితులు పాల్గొన్నారు